بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

18 జనవరి 2023 క్రీ, శ. 05 రజబ్ 1445 హి,ఖ.
18 సులహ్ 1403 హి, శ.

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9
సంచిక : 03

వార్షిక చందా 600/-రూ॥

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قَالَ هٰذَا رَحۡمَةٌ مِّنۡ رَّبِّىۡ‌ۚ فَاِذَا جَآءَ وَعۡدُ رَبِّىۡ جَعَلَهٗ دَكَّآءَ‌ ۚ وَكَانَ وَعۡدُ رَبِّىۡ حَقًّا

అనువాదం: అతడిట్లనెను. “ నా ప్రభువు అనుగ్రహమిది. నా ప్రభువు వాగ్దానము వచ్చినప్పుడు దానిని అతడు ముక్కలు ముక్కలు చేసివేయును. నిశ్చయముగా నా ప్రభువు వాగ్దానము సత్యమైనది.”

( కహఫ్: 99)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**పర్వతాలు, నేల యొక్క అణువణువు నదులు, సముద్రపుల ప్రతి చుక్క చెట్లు, వృక్షాల ప్రతి ఆకు, వాటి అన్ని భాగాలు, మానవ మరియు జంతువులలో ప్రతి వర్గము దేవుని గుర్తెరుగును. అతని పట్ల విధేయత చూపును. అతని పవిత్రత, పరిశుద్ధతలో నిమగ్నమై ఉన్నాయి.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

అదే విధముగా మీరు మీ సత్కార్యములను ప్రజలకు కనిపించే విధముగా ఆచరించకుము అని ఇంజీలులో గలదు. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రం నీవు చేయు సత్కార్యములన్నింటిని గోప్యముగా దాచకుమని హెచ్చరిస్తుంది. కొన్ని అనివార్య కారణాల వలన అది కూడ మీకు ప్రయోజనం చేకూర్చుతుందని భావించినచో కొన్ని సత్కార్యములను గోప్యముగా ఆచరించవచ్చును. కొన్ని సత్కార్యములు బహిరంగముగా ఆచరించవచ్చును. బహిరంగముగా సత్కార్యములను చేసి చూపినచో సాధారణ ప్రజానికానికి శ్రేయస్సు కరమా? లేదా? ఆలోచించుము. ఫలితముగా నీరు రెండు ప్రతిఫలాలు లభించును. అదే విధముగా ఒక్క సత్కార్యము కూడ చేయలేని బలహీనులు నిన్ను అనుసరిస్తూ చివరికి ఆ సత్కార్యములోనైన పాల్గొనవచ్చును. మొత్తానికి అల్లాహ్ తాలా తన గ్రంథములో సిర్రన్ వ అలానియ్యతన్ అనగా గోప్యముగా మరియు బహిర్గతముగా దానధర్మాలు చేసి చూపుము. ఆ ఆదేశాల విశిష్టతలను అతడే స్వయముగా వివరించెను. దాని అర్థమేమనగా, కేవలం మాటలతోనే కాకుండా ఆచరణాత్మకముగా కూడ ప్రజలను ప్రోత్సాహపర్చుము. ఎందుకనగా అన్ని చోట్ల కేవలం మాటలే ప్రభావం చూపలేవు. అన్ని చోట్ల ఆదర్శవంతమైన నడవడికయే అధిక ప్రభావమును చూపుతుంది.

మరల ఇంజీలులో ఈ విధముగా గలదు. నీవు దుఆలు చేయు చున్నప్పుడు నీ గుడారములోకి వెళ్ళుము. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రము నీవు దుఆలను ఎల్లప్పుడు గోప్యముగానే చేయకుము. కొన్ని సందర్భాలలో నీవు నీ సోదరుల ముందు బహిరంగముగా దుఆలు చేయుము. ఒకవేళ నీవు చేసిన ఏదేని దుఆ స్వీకరించబడినచో ఇతరుల విశ్వాస పటిష్టానికి కారణమగును. ఇతరులలో కూడ దుఆ చేయాలనే ఆకాంక్ష పెగుతుంది.

మరల ఇంజీలులో ఈ విధముగా దుఆ చేయమని గలదు. ఓ నా తండ్రి! ఆకాశముపై ఉన్నావు. నీ నామము పరిశుద్ధము. నీ రాజ్యం స్థాపించబడాలి. ఆకాశముపై నీ ఇష్టానుగుణముగా నడిచినట్లు భూమండలంపై కూడ నీ ఇష్టానుగుణముగా నడవాలి. మా ప్రతీ దినపు రొట్టెలలో నుండి నేటి దినపు రొట్టెలను మాకు ప్రసాదించుము. ఏ విధముగా మేము మా నుండి అప్పులు తీసుకున్న వారిని క్షమించెదమో అదే విధముగా మా అప్పు నుండి నీవు మమ్ము క్షమించుము. మమ్ములను పరీక్షించకుము. చెడు నుండి కాపాడుము. ఎందుకనగ చక్రవర్తిత్వం, అధికారం, వైభవం అన్ని అన్నివేళల నీకే వర్తించును. కాని ఖుర్ఆన్ భూమండలం పరిశుద్ధముగా లేదని పేర్కొనడం లేదు. కేవలం ఆకాశంలోనే కాకుండా భూమండలంపై కూడ పవిత్రత ఉన్నది. అతడు తెల్పినట్లుగా **వ ఇన్ మిన్ షైఇన్ ఇల్లా యుసబ్బిహు బి హందిహీ** ( బనీ ఇస్రాయిల్:45) **యుసబ్బిహు లిల్లాహి మాఫి స్సమావాతి వమా ఫిల్ అర్జ్** (జుమా: 2) అనగా, భూమ్యాకాశములలో గల అణువణువు దేవుని పవిత్రతను, ఘనతను కొనియాడుచున్నాయి. వాటిలో ఉన్న ప్రతి అణువు అతడి పవిత్రతను, ఘనతను స్తుతించుచున్నాయి. పర్వతములు అతనిని స్తుతించును. లేదా స్తుతించుటలో నిమగ్నమై ఉన్నాయి. చెట్లు అతనిని స్తుతించుటలో నిమగ్నమై ఉన్నాయి. అనేక మంది సత్పుర్షులు అతనిని స్తుతించుటలో నిమగ్నమై ఉన్నారు. ఏ వ్యక్తి అయితే తన హృదయము, నాలుకతో దేవునిని స్తుతించుటలో నిమగ్నము కాకుండా, అతనికి విధేయతను చూపకుండా ఉండునో అతనికి రకరకాల కష్టాలు, శిక్షలు, దేవుని నిర్ణాయ్మాక తీర్మాణాలు అతనిని వంచునట్లు చేయును. దేవదూతలను గూర్చి దైవ గ్రంథములో పేర్కొనట్లుగా వారు ఎంతో ఉత్తమమైన విధేయతను ప్రదర్శిస్తున్నారు. ఈ స్తుతింపుయే భూమండలపు అణువణువు మరియు కోణ కోణంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. ప్రతీది అతనికి విధేయతను ప్రదర్శిస్తున్నది. అతని అనుమతి లేనిదే ఒక్క ఆకు కూడ రాలదు. అతని అనుమతి లేనిదే ఏ ఔషదము కూడ స్వస్థతను ప్రసాదించదు. ఏ ఆహారము కూడ ప్రయోజనం చేకూర్చదు. భూమండలంపై ఉన్నవన్నియు అత్యంత విధేయత, వినమ్రతలతో అతనిని ఆరాదిస్తూ దేవుని ఆస్థానంలో పడిపోయినవి. అతని విధేయతలో నిమగ్నమై పోయాయి.

పర్వతాలు, నేల యొక్క అణువణువు నదులు, సముద్రపుల ప్రతి చుక్క చెట్లు, వృక్షాల ప్రతి ఆకు, వాటి అన్ని భాగాలు, మానవ మరియు జంతువులలో ప్రతి వర్గము దేవుని గుర్తెరుగును. అతని పట్ల విధేయత చూపును. అతని పవిత్రత, పరిశుద్ధతలో నిమగ్నమై ఉన్నాయి. అందుకోసమే అల్లాహ్ తాలాహ్ **యుసబ్బిహు లిల్లాహి మాఫి స్సమావాతి వమా ఫిల్ అర్జ్** (జుమా: 2)అని తెలిపెను అనగా, భూమ్యాకాశములలో గల అణువణువు దేవుని పవిత్రతను, ఘనతను కొనియాడుచున్నాయి. వాటిలో ఉన్న ప్రతి అణువు అతడి పవిత్రతను, ఘనతను స్తుతించుచున్నాయి. అలాంటప్పుడు భూమండలంపై దేవుని పవిత్రత, పరిశుద్ధత ఉండదా?. ఇలాంటి ఒక పదం ఒక సంపూర్ణ విజ్ఞానుని నుండి ఉచ్చరింపబడదు. ఒక విధముగా చూసినచో భూమిపై గల వస్తువులన్నింటిలో ఏదో ఒకటి ధర్మశాస్త్ర ఆదేశము ప్రకారము ఆచరిస్తున్నది. ఏదో ఒకటి దేవుని నిర్ణాయాత్మక తీర్మాణమును అనుసరిస్తున్నది.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మీరు దారుల హక్కులను చెల్లించండి.

(2465) హజ్రత్ అబూ సయీద్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. హుజూర్ (స) ఇలా తెలిపారు: చూడండి! దారిలో కూర్చొవద్దు. అందుకు అనుచరులు “మాకు గత్యంతరం లేదు కదా!. దారిలోనే మేము కూర్చొవలసి ఉంటుంది. అక్కడే మేము పరస్పరం మాట్లాడు కుంటాము. ” అని విన్నవించు కున్నారు. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒకవేళ మీరు దారులనే వ్యాపార స్థావరాలుగా మార్చుకోదలచినచో మీరు దారుల హక్కులను చెల్లించండి. అందుకు అనుచరులు “ దారుల హక్కులు ఏమిటి? ” అని విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు. “ మీరు నేలవైపే చూడండి. ఇబ్బంది కల్గించే వస్తువులను దారిలో నుండి తీసివేయండి. ఎవరైన సలాం తెల్పినచో జవాబు ఇవ్వండి. మంచిని మాట్లాడండి. చెడు గురించి ఏ మాత్రం మాట్లాడు కోవద్దు. **(సహి బుఖారి, కితాబుల్ మజాలిమ్, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నతకు అనుగుణంగా తమ జీవితాన్ని గడపడానికి ప్రయత్నించిన ఒక మహోన్నతవ్యక్తిత్వం గలవారి గురించి ఈ రోజు నేను ప్రస్తావించుతున్నాను. వారు హజ్రత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ కుమార్తె మరియు దివంగత సాహిబ్జాదా మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ శ్రీమతి గారైన గౌరవనీయమైన అమతుల్ ఖుద్దూస్ సాహిబా గారు. వారు హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి గారి కోడలు. వారు ఖాదియన్‌లో నివసించినప్పటికీ, గతకొన్ని రోజులుగా రబ్వాలో ఉన్నటు వంటి తమ కుమార్తెల వద్ద ఉన్నారు. అక్కడ వారు 96 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

మంచి జ్ఞాపకాలను వదిలివెళ్ళేవారు, ఇతరులకు ప్రయోజనకరంగా ఉండేవారు, ఆచరణాత్మకముగా ప్రపంచంపై తమ విశ్వాసానికి ప్రాధాన్యతనిచ్చువారు, అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞలను అనుసరించడానికి ప్రయత్నించు వారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ యొక్క లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రయత్నించువారు, ఖిలాఫత్-ఎ-అహ్మదీయత్‌కు నిజంగా విధేయులుగా ఉన్నవారు, మానవాళి హక్కులను నెరవేర్చడానికి తమ శాయశక్తులా ప్రయత్నించు వారు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆనందాన్ని పొందేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నించేవారు చాలా అదృష్టవంతులు. వీరి కోసం అందరూ అభినందన పదాలు మాత్రమే పలుకుతారు. అలాగే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకారం ఇలాంటి వారు స్వర్గానికి గమ్యస్థానం పొందుతారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ముగ్గురు కుమార్తెలను మరియు ఒక కుమారుడిని అనుగ్రహించాడు. ఆమె కుమార్తెలలో ఒకరైన అమాతుల్ అలీమ్ సాహిబా ప్రస్తుతం పాకిస్థాన్ సదర్ లజ్నా (మహిళల సహాయక సంస్థ జాతీయ అధ్యక్షురాలు) గా కొనసాగుతున్నారు. పైగా వీరు మన్సూర్ అహ్మద్ ఖాన్ సాహిబ్, వకీల్-ఎ-ఆలా, తహరీక్-ఏ-జదీద్ గారి శ్రీమతి. మిగిలిన ఇద్దరు కుమార్తెలలో ఒకరు, అమాతుల్ కరీమ్ సాహిబా గారు కెప్టెన్ మాజిద్ సాహిబ్ గారి శ్రీమతి కాగా, అమాతుల్ రవూఫ్ సాహిబా గారు డాక్టర్ ఇబ్రహీం మునీబ్ సాహిబ్ గారి శ్రీమతిగా ఉన్నారు. వారి కుమారుడైన మిర్జా కలీమ్ అహ్మద్ గారు అమెరికాలో ఉంటున్నారు.

తొలినాళ్లలో వారి ఆర్థిక స్తోమత చాలా తక్కువగా ఉండేది. ఒక దర్విష్ కుమార్తె వివాహం చేయవలసి వచ్చినప్పుడు, మా అమ్మ తన స్వంత ఆభరణాలను బదులుగా ఇచ్చి, వధువుకు నచ్చినంత కాలం వాటిని ఉపయోగించుకోవచ్చని, ఆ తర్వాత తిరిగి ఇవ్వమని చెప్పింది. ఆ తరువాత మరొక దర్వేష్ కుమార్తే వివాహానికి మరల ఇచ్చేవారు. ఆ విధముగా చాలా మంది అమ్మాయిలు మా అమ్మ గారి ఆభరణాల నుండి ప్రయోజనం పొందారు. ఎందుకంటే, దర్వేష్‌ల ప్రారంభ కాలంలో, దర్వేష్‌ల పరిస్థితులు అంత బాగా లేకుండెను.

అమతుల్ ఖుద్దూస్ సాహిబా గారి చివరి వయస్సులో దృష్టిని కోల్పోయారు. మరియు వినికిడి యంత్రాన్ని కూడా ఉపయోగించేవారు. వారు తమ వినికిడిని కోల్పోయినా కూడ ఆ సమయాన్ని సంతృప్తిగా గడిపారు. ఎప్పుడూ కృతఘ్నత చూపలేదు. ఎవరైనా వారి ఆరోగ్యం గురించి ఆరా తీసినప్పుడు అల్ హందులిల్లాహ్ అని సమాధానం ఇచ్చేవారు.

చాలా మంది ముస్లిమేతరులు వారి అంత్యక్రియలకు హాజరై వారిని ఎంతో గొప్పగా కొనియాడారు. వారిలో ఫతే జంగ్ సింగ్, పంజాబ్ అసెంబ్లీ మాజీ సభ్యుడు కూడ ఉన్నాడు. అతని బాల్యం వారి ఇంట్లోనే మరియు వారి సంరక్షణలోనే గడిచింది అని పేర్కొన్నాడు. మృతదేహాన్ని స్వీకరించేందుకు వాఘా బోర్డర్‌కు కూడా వెళ్లారు. తన తల్లిని రెండోసారి సమాధి చేసినట్లుగా ఉందని కూడ అన్నారు. వారు బాల్యంలో వారి ఇంటికి వెళ్లేవారని, వారు అతనికి అన్నపానియాలను అందించేవారని, బాగుగా చూసుకునేవారని కూడ తెలిపారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి పట్ల వారు చూపిన వినయం మరియు అసాధారణ విధేయతను వారు అదే విధముగా కొనసాగించారు. నాతో కూడా అదే బంధాన్ని కొనసాగించారు. వారు ఒక రోల్ మోడల్. వారు నన్ను ఇక్కడ కలిసినప్పుడు కూడ ఎంతో గౌరవంగా మరియు మర్యాదగా కలిశారు. నేను 2005లో ఖాదియాన్‌కు వెళ్లినప్పుడు, వారు అతిథుల ఆతిథ్యంపై చాలా శ్రద్ధ చూపించారు. ఆ తరువాత ప్రతి సమావేశంలో సంతోషించేవారు. వారి ముఖంలో ఆ ఆనందం ఎంతో స్పష్టంగా కనిపించేది.

ప్రస్తుతం, ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి ప్రత్యక్ష వారసులు ఎవరు నివసించడం లేదు. అక్కడ నివాసం ఉండుటకు తగు అన్ని రకాల పరిస్థితులను అల్లాహ్ తాలా ఏర్పాటు చేయుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతురాలి స్థాయిని పెంచుగాకా!. ఆమీన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 15 సెప్టెంబర్ 2023 ( 15 తబూక్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ లోకంలోకి ఎవరు వచ్చినా, ఇక్కడ కొంత సమయం గడిపిన తర్వాత, చివరికి వెళ్ళిపోతారనేది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దివ్య శాసనం. అయితే, మంచి జ్ఞాపకాలను వదిలివెళ్ళేవారు, ఇతరులకు ప్రయోజనకరంగా ఉండేవారు, ఆచరణాత్మకముగా ప్రపంచంపై తమ విశ్వాసానికి ప్రాధాన్యతనిచ్చువారు, అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞలను అనుసరించడానికి ప్రయత్నించు వారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ యొక్క లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రయత్నించువారు, ఖిలాఫత్-ఎ-అహ్మదీయత్‌కు నిజంగా విధేయులుగా ఉన్నవారు, మానవాళి హక్కులను నెరవేర్చడానికి తమ శాయశక్తులా ప్రయత్నించు వారు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆనందాన్ని పొందేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నించేవారు చాలా అదృష్టవంతులు. వీరి కోసం అందరూ అభినందన పదాలు మాత్రమే పలుకుతారు. అలాగే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకారం ఇలాంటి వారు స్వర్గానికి గమ్యస్థానం పొందుతారు. (సహీహుల్-బుఖారీ, కితాబుల్-జనాయిజ్, హదీస్ 1367)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నతకు అనుగుణంగా తమ జీవితాన్ని గడపడానికి ప్రయత్నించిన ఒక మహోన్నతవ్యక్తిత్వం గలవారి గురించి ఈ రోజు నేను ప్రస్తావించుతున్నాను. వారు హజ్రత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ కుమార్తె మరియు దివంగత సాహిబ్జాదా మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ శ్రీమతి గారైన గౌరవనీయమైన అమతుల్ ఖుద్దూస్ సాహిబా గారు. వారు హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి గారి కోడలు. వారు ఖాదియన్‌లో నివసించినప్పటికీ, గతకొన్ని రోజులుగా రబ్వాలో ఉన్నటు వంటి తమ కుమార్తెల వద్ద ఉన్నారు. అక్కడ వారు 96 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు 1/9 వంతు వసియ్యత్ చేశారు. వారి జీవితానికి చెందిన కొన్ని అంశాలను ప్రస్తావించుతాను.

1951నాటి జల్సా సాలాన ప్రారంభోత్సవం సందర్భంగా, హజ్రత్ ఖలీఫతుల్

మసీహుస్సాని రజి గారు వారి వివాహ ప్రకటన హ్రజత్ మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ గారితో చేశారు. ఆ సందర్భములో హుజూర్ రజి ఇలా అన్నారు: “కొన్ని కారణాల వల్ల, నేను జల్సా ప్రారంభ కార్యక్రమానికి ముందే రెండు నికాహ్ వేడుకలను ప్రకటించాలనుకుంటున్నాను. ఒకటి వారిది, మరొకటి హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి కుమార్తెది. మరల హుజూర్ ఇలా అన్నారు. “నేను రెండు నికా వేడుకలను మాత్రమే ప్రకటించాలను కుంటున్నాను. ఎందుకనగా, ఒకవేళ నేను ఈ విషయాన్ని ముందే ప్రకటించి ఉంటే, నికాహ్ ప్రకటనల కోసం చాలా అభ్యర్థనలు వచ్చేవి. జల్సా సందర్భంగా చాలా ఎక్కువ వివాహ ప్రకటనలు చేసినట్లైతే ప్రసంగం సమయం కూడా తగ్గుతుంది. మొత్తానికి హుజూర్ రజి ఆ జల్సా సందర్భంలో ఈ రెండు నికాహ్‌లను ప్రకటించారు. వారి పిన్నాన్న కుమారుడు సయ్యద్ దావుద్ అహ్మద్ సాహిబ్ (గౌరవనీయులైన అమతుల్ ఖుద్దూస్ సాహెబా గారి వకీల్) ప్రతినిధిగా కొనసాగారు. వివాహ ప్రకటన సందర్భంగా, హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా అన్నారు: “నేను సాధారణంగా నా కుమార్తెలను జీవిత సమర్పితులకు (జమాఅత్ సేవకులకు) మాత్రమే ఇచ్చి వివాహం చేస్తుంటాను. కావున అమతుల్ నసీర్ సాహిబా గారి వివాహం పీర్ మొయినొద్దీన్ సాహిబ్‌తో జరిగింది.

(ఖుత్బాత్-ఎ-మహ్మూద్, సంపుటి 3, పేజీలు. 650-651)

వారి (అమతుల్ ఖుద్దూస్ సాహెబా) అప్పగింతల కార్యక్రమములో హ్రజత్ డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ గారి శ్రీమతి అభ్యర్థన మేరకు హ్రజత్ ఖలీఫతు-ఉల్-మసీహ్ స్సాని రజి గారు వధువు తరుపున ఆ కార్యక్రమములో పాల్గొన్నారు. (అల్-ఫజల్ లాహెూర్, 26 అక్టోబర్ 1952, పేజి.3) తమ కుమారుడి తరుపున పాల్గొనలేదు. పెళ్ళి పెద్దగా పెళ్ళి సామాగ్రితో వెళ్ళకుండా వధువు తరుపున ఆ కార్యక్రమములో పాల్గొన్నారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ముగ్గురు కుమార్తెలను మరియు ఒక కుమారుడిని అనుగ్రహించాడు. ఆమె కుమార్తెలలో ఒకరైన అమాతుల్ అలీమ్ సాహిబా ప్రస్తుతం పాకిస్థాన్ సదర్ లజ్నా (మహిళల సహాయక సంస్థ జాతీయ అధ్యక్షురాలు) గా కొనసాగుతున్నారు. పైగా వీరు మన్సూర్ అహ్మద్ ఖాన్ సాహిబ్, వకీల్-ఎ-ఆలా, తహిరీక్-ఏ-జదిద్ గారి శ్రీమతి. మిగిలిన ఇద్దరు కుమార్తెలలో ఒకరు, అమాతుల్ కరీమ్ సాహిబా గారు కెప్టెన్ మాజిద్ సాహిబ్ గారి శ్రీమతి కాగా, అమాతుల్ రవూఫ్ సాహిబా గారు డాక్టర్ ఇబ్రహీం మునీబ్ సాహిబ్ గారి శ్రీమతిగా ఉన్నారు. వారి కుమారుడైన మిర్జా కలీమ్ అహ్మద్ గారు అమెరికాలో ఉంటున్నారు.

తమ వివాహం జరిగిన కొన్ని రోజుల తరువాత మిర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ తన భార్యను తనతో తీసుకెళ్లేందుకు పత్రాలను సిద్ధం చేసుకుంటున్న సందర్భములో హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు మిర్జా వసీం అహ్మద్ గారితో ఇలా అన్నారు. సాధారణంగా పాకిస్తాన్ మరియు భారతదేశం మధ్య సంబంధాలు చాలా హెచ్చుతగ్గులకు గురవుతుంటాయి. ఆ రోజుల్లో కూడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనసాగాయి. అందుకు హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి వారితో “మీ భార్య పత్రాలు సరైన సమయంలో సిద్ధమవుతుంటాయి. నీవు ఆ పత్రాల విషయాన్ని ప్రక్కన పెట్టి వెంటనే ఖాదియన్‌కు తిరిగి వెళ్ళుము. ఎందుకంటే అక్కడ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కుటుంబానికి చెందిన వారిలో ఒక్కరైన ఉండాలి.

కావున వెంటనే విమానంలో మీ సీటును బుక్ చేసుకో. సీట్లు అందుబాటులో లేకపోయినచో మీరు చార్టర్డ్ ఫ్లైట్‌లో ప్రయాణించ వలసి వచ్చినప్పటికీ, మీరు తప్పనిసరిగా వెళ్ళవలసి ఉంటుంది. మరలల ఇలా తెలిపారు. ఎందుకనగా ఒకవేళ మీరు అక్కడ లేకుంటే మరియు త్యాగాలు చేయడంలో ఇతరులకు ఉదాహరణగా ఉండలేకపోతే, ప్రజలు ఎలా త్యాగాలు చేస్తారు?” మిర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ త్యాగం చేసిన విధముగానే సాహిబ్జాదీ అమాతుల్ ఖుద్దూస్ సాహిబా గారు కూడ త్యాగం చేశారు.

పత్రాలు ఎప్పుడు పూర్తి అవుతాయనేది తెలియదు. మరొవైపు పరిస్థితులు క్లిష్టముగా ఉన్నాయి. బహుశా పరిస్థితులు ఇంకా చేజారిపోవచ్చును. ఏది ఏమైనప్పటికీ, ఇది వర్తమాన ఖలీఫా యొక్క ఆదేశం కావున వారు (అమతుల్ ఖుద్దూస్ సాహిబా) కూడ తన భర్తను సంతోషంగా సాగనంపారు. అలా వారు ప్రపంచంపై ధర్మానికి ప్రాధాన్యతను ఇచ్చారు. డాక్టర్ హష్మతుల్లా సాహిబ్ ఇలా తెలిపారు. మియాఁ వసీం అహ్మద్ సాహిబ్‌కు వీడ్కోలు పలికేందుకు హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి లాహెూర్‌లోని విమానాశ్రయంనకు చేరుకొని, విమానం బయలుదేరి కనిపించకుండా పోయేంత వరకు హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి విమానాశ్రయంలోనే నిలబడి పదే పదే విమానంను చూస్తూ మరియు దుఆలు చేస్తూ ఉన్నారు. వివాహం జరిగిన ఒక సంవత్సరం తరువాత పత్రాలన్ని పూర్తిగా సిద్ధమైన తరువాత వారు (అమతుల్ ఖుద్దూస్ సాహెబా ) ఇలా తెలిపారు. నేను ఖాదియాన్‌కు బయలుదేరుతున్న సమయంలో హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ప్రత్యేకించి నాతో “ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అడుగులు ఎక్కువగా పడిన మరియు హుజూర్ (అ) గారు శిక్షణా తరగతులను బోధించిన ప్రాంగణమైన ఉమ్మే నాసిర్ గారి ఇంటిలోనే నివాసం ఉండగలరు ” అని అన్నారు. (ఖుత్బాత్-ఎ-మస్రూర్, సంపుటి 5, పేజీలు. 180-181, 184-185)

ఖాదియాన్‌కు వెళ్లిన తర్వాత, సాహిబ్జాది అమాతుల్ ఖుద్దూస్ సాహిబా జమాఅత్ మహిళలను, స్త్రీలను ఏకం చేయడంలో, వారిని ఒక సంస్థలో భాగస్వాములను చేయుటలో మరియు పుణ్యస్థావరాల పరిరక్షకుల భార్యలు మరియు పిల్లల పట్ల సానుభూతితో వ్యవహరించడంలో కీలక పాత్ర పోషించారు. వారి వలన ఖాదియాన్ మహిళలకు చాలా ఊరట లభించింది. ఖాదియాన్ నుండి దర్వేష్‌ల భార్యలు, కూతుళు ళ్ళ ఈ విషయంను గూర్చి ప్రస్తావించుతూ నాకు లెక్కలేనన్ని ఉత్తరాలు వ్రాసారు. హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా గారు లండన్ చేరుకున్న తరువాత మే4, 1984న మొదటి జుమా ప్రసంగంను ఇచ్చారు. ఆ సమయంలో ప్రపంచ అహ్మదీయులను ఉద్దేశించి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పదాలలో మన్ అన్‌సారి ఇలల్లాహి అని పిలిచారు. అదే విధముగా ఇస్లాం ప్రచారంను విస్తరింపజేయడానికి ఒక విస్తృత స్థాయి ప్రణాళికను కూడ ప్రకటించారు. (ఖుత్బాత్-ఎ-తాహిర్, సంపుటి 3, పేజీలు. 232-233, జుమా ప్రసంగం, 4 మే 1984) ఈ లక్ష్యాలను నెరవేర్చడం కోసం ఒక పెద్ద భవనం అవసరం ఉందని కూడా పేర్కొన్నారు. యూరప్ కోసం రెండు కొత్త కేంద్రాలను ఒకటి ఇంగ్లాండ్‌లో మరియు మరొకటి జర్మనీలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, ఇందుకోసం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన దయతో ధనమును సమకూర్చుతాడని తెలిపారు. (ఖుత్బాత్-ఎ-తాహిర్, సంపుటి 3, పేజీలు. 264-266, జుమా ప్రసంగం 18 మే 1984) ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రజలను ప్రోత్సహించారు.

కావున ఖాదియన్ మహిళలు మరోసారి పూర్తి అభిమానం మరియు విధేయతతో స్పందించారు. సాహిబ్జాది అమతుల్ ఖుద్దూస్ సాహిబా సదర్ లజ్నా ఇండియాగా పనిచేస్తున్నారు. వారు తమ నివేదికలో, ఈ పథకాన్ని ప్రారంభించిన తర్వాత, అల్లాహ్ దయతో, భారతదేశానికి చెందిన లజ్నా ఇమాయిల్లా హుజూర్ రహ్మ పిలుపును స్వాగతిస్తూ మనస్ఫూర్తిగా తమ వద్ద ఉన్న నగలు మరియు డబ్బును సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. వారు కూడ స్వయంగా తమ నగలన్నింటిని కూడ సమర్పించారు. భారతదేశంలోని లజ్నా ఇమాయిల్లా తరుపున ముందుగా వారు ఖాదియాన్‌కు చెందిన లజ్నా ఇమాయిల్లాల వాగ్దానాలను హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ సన్నిదికి పంపించారు. అందుకు హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు 10 ఆగష్టు 1984నాటి జుమా ప్రసంగంలో ఖాదియన్ లజ్నా గురించి ఇలా పేర్కొన్నారు, “ఖాదియన్ లజ్నా (మహిళలు) గురించి నాకు ఒక నివేదిక వచ్చింది. నిజానికి నేను ఈ నివేదిక కోసంమే వేచి ఉన్నాను. ఎందుకంటే తహిరీక్-ఎ-జాదిద్ పథకం ప్రారంభించినప్పుడు అసాధారణ త్యాగాలను ప్రదర్శించే గౌరవం ఖాదియన్ మహిళలకు దక్కింది. ఇప్పుడు అక్కడ చాలా తక్కువ మంది స్త్రీలు మాత్రమే ఉన్నారు, కానీ ఎంతమంది ఉన్నా, నేను వారికి సంబంధించిన సమాచారం కోసం వేచి ఉన్నాను. త్యాగ రంగంలో అగ్రగామిగా ఉండటం వారి హక్కు. కాబట్టి ఆనాటి స్త్రీలు ఆ సమయంలో ఖాదియన్ పేరును మారుమ్రోగించారు. కావున నేడు కూడ అలాగే మారు మ్రోగించండి. అల్ హందులిల్లాహ్. నాకు అక్కడి నుండి నివేదిక కూడా వచ్చింది. కొత్త కేంద్రాల కోసం భారతదేశానికి చెందిన సదర్ లజ్నా, ఖాదియన్‌కు చెందిన లజ్నా మరియు నాసిరత్ వాగ్దానాలను జూలై 16న నాకు పంపినట్లు నాకు తెలియజేసారు. వారు “ హుజూర్ గారి జుమాప్రసంగాలు స్త్రీలలో గొప్ప త్యాగస్ఫూర్తిని కలిగించాయని , అల్లాహ్ దయతో వారు తమ వద్ద ఉన్నదంతా ఇచ్చారని ” వ్రాసారు. కానీ ఆ త్యాగస్ఫూర్తి ఇంకా చల్లారలేదు. వారు చాలా మక్కువను కలిగి ఉన్నారు. వారి వద్ద ఇంకా ఏమైన ఉన్నా కూడ వాటిని కూడ వారు దేవుని మార్గంలో సమర్పించేవారు. (ఖుత్బాత్-ఎ-తాహిర్, సంపుటి 3, పేజీ. 434, శుక్రవారం ప్రసంగం, 10 ఆగస్టు 1984)

ఇది సాహిబ్జాది అమాతుల్ ఖుద్దాన్ సాహిబా హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ కు పంపిన లేఖ. 1991లో, హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు భారతదేశంలోని ఖాదియాన్‌కు వెళ్లి ఇలా అన్నారు, “భారతదేశంలోని మహిళలందరిని గురించి నేను చెప్పలేను, కానీ అల్లాహ్ యొక్క దయతో, ఖాదియన్ లజ్నాకు సంబంధించి వారు అసమానమైన ఉదాహరణలను ప్రదర్శిస్తారని నేను చెప్పగలను. ఖాదియన్ జమాత్ చాలా పేద జమాఅత్. , అయినప్పటికీ ఏ విజ్ఞప్తి చేసినా కూడ, ఇక్కడి మహిళలు మరియు బాలికలు చాలా ఉత్సాహంతో మరియు అభిమానంతో ముందుకు వస్తారు, కొన్నిసార్లు మీ సామర్థ్యమునకు మించి త్యాగం చేస్తున్నారు కావున ఇక చాలు అని వారిని ఆపాలని నా మనస్సు కోరుకుంటుంది, నిజం చెప్పాలంటే, ఒకవైపు ఆనందం కల్గుతుంది, మరోవైపు వారి కోసం చింతన కల్గుతుంది. అయితే ఎవరి కోసం వారు ఈ త్యాగాలు చేస్తున్నారో వారికి ప్రతిఫలంను ఎలా ఇవ్వాలో బాగా తెలుసు అని నేను ఆలోచిస్తుంటాను. ఆ అల్లాహ్, తన దయతో, భవిష్యత్తులో వారి విశ్వాసం మరియు ప్రాపంచిక అవసరాలు రెండింటని సమృద్ధిగా అనుగ్రహిస్తాడు.

మరల హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ ఇలా పేర్కొన్నారు, “ఒక సందర్భంలో, నేను కేంద్రాల కోసం విజ్ఞప్తి చేసినప్పుడు, అహ్మదీ అమ్మాయిలు వారి డబ్బు పెట్టెలను తెరిచి, వారి విశ్వాసం కోసం వారు సేవ్ చేసిన కొన్ని నాణేలను ఇచ్చారు.” మరల ఇలా తెలిపారు. “మన ప్రభువు ఎంతో దయగలవాడు మరియు మహిమాన్వితుడు! కొన్ని సమయాల్లో అభిమానం లేదా ఉత్సాహం లేకుండా, అతని పాదాల వద్ద మిలియన్ల కొద్ది ధనమును సమర్పించిన కూడా అతడు దానిని తిరస్కరిస్తాడు. వాటికి విలువను ఇవ్వడు. పైగా వాటిని అంగీకరించడు. కాని ఒక నిజాయితీపరుడైన, పేద వ్యక్తి తన వద్ద ఉన్న డబ్బు మొత్తాన్ని ప్రేమతో సమర్పించినప్పుడు, అతను దానిని మరింత ప్రేమతో మరియు ఆప్యాయతతో అంగీకరిస్తాడు. మీరు మీ ప్రియమైనవారి నుండి బహుమతులను స్వీకరించి, వారిని ప్రేమించినట్లే, దేవుడు తన అంగీకారాన్ని ప్రదర్శించే మార్గాలను కూడా కలిగి ఉన్నాడు. దేవుడు అట్టి మార్గాల ద్వారా తక్కువ డబ్బుకు కూడా ఖచ్చితంగా విలువనిస్తాడని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను. (హవ్వా కి బెటియాఁ పేజీలు. 87-88, జల్సా సాలానా ఖాదియాన్ 27 డిసెంబర్ 1991లో మహిళలకు ప్రసంగం) జల్సా సాలానలో హుజూర్ రహ్మ గారు మహిళలను ఉద్దేశించి ప్రసంగిచిన ప్రసంగం యొక్క సారాంశం ఇది.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి అమతుల్ ఖుద్దూస్ సాహిబాను ఖాదియన్‌కు పంపినపుడు, వివిధ జమాత్‌లలో ఉన్న మహిళలను సంఘటితం చేయాలని సూచించారు. వారు అక్కడికి వెళ్లగానే ఖాదియాన్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ తర్వాత, 1955లో వారు స్థానిక సదర్ లజ్నాగా పనిచేశారు. తర్వాత భారతదేశ సదర్ లజ్నాగా ఎన్నికైంది. 1959లో, స్థానిక సదర్ లజ్నాగా మరొకరిని ఎన్నుకోగా, ఆనాటి నుండి వారు భారతదేశంలోని సదర్ లజ్నాగా సేవలందిస్తూ వచ్చారు. అలా వారు అల్లా దయతో 1999 వరకు ఈ సదర్ లజ్నా భారత్‌గానే కొనసాగారు. ఆ తరువాత గౌరవ సభ్యురాలిగా కొనసాగారు. వారు తమ పదవీ కాలంలో భారతదేశం అంతటా వివిధ జమాత్‌లను పర్యటించారు. మొత్తానికి వారు 46 సంవత్సరాల పాటు సేవలందించారు. లజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు ప్రారంభంలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రారంభంలో ప్రత్యుత్తరాలు రానప్పటికీ వారు ఉత్తరాలు వ్రాస్తూ ఉండేవారు. ఆ తరువాత వారు సాహిబ్జాదా మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ గారి చిరునామాను లేఖలలో వ్రాసారు. ఈ ప్రయత్నాల ద్వారా వారు భారతదేశ స్థానిక జమాత్ లను క్రమంగా ఏకం చేశారు. భారతదేశంలో అనేక విభిన్న స్థానిక భాషలు ఉన్నాయి. వారికి వచ్చిన ప్రత్యుత్తరాలు వివిధ భాషలలో వ్రాయబడ్డాయి. ఇది కూడా మరొక సమస్యగా ఎదురైంది. అప్పుడు ఆ ఉత్తరాలను స్థానిక మిషనరీల సహాయంతో అనువాదించారు. క్రమంగా, వారు మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్‌తో పాటు జమాఅత్‌కు చెందిన మారుమూల గ్రామాల పర్యటనలకు వెళ్లడం ప్రారంభించారు. ఈ విధంగా, దేశ విభజన తరువాత మారు మూల గ్రామాల జమాఅత్‌లకు చాలా సహాయం అవసరమయ్యే స్థితిలో వారి అవసరాలకు అనుగుణముగా సహాయంను అందించారు.

వారి కుమార్తె అమతుల్ అలీమ్ ఇలా వ్రాశారు, "హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ గారి సమయంలో వారు భారతదేశం నుండి వచ్చిన లేఖలను క్లుప్తీకరించడానికి బాధ్యత వహించే బృందాన్ని కూడా ఏర్పాటు చేశారు. హుజూర్‌కు ఆ లేఖల సారాంశాలు పంపబడ్డాయి. హుజూర్ రహ్మగారు ఈ పనికి చాలా సంతోషించారు. ఖురాన్‌కు సంబంధించి వారు గొప్ప సేవలందించారు. వారు ఖాదియాన్‌కు చెందిన 250 మంది బాలికలకు పవిత్ర ఖురాన్‌ను నేర్పించారు. పాఠశాల బాలికలు పవిత్ర ఖురాన్ నేర్చుకోవడానికి మొదట ఉదయం, తరువాత మధ్యాహ్నం గుంపులుగా వచ్చేవారు. భారతదేశంలో 10 వతరగతి మరియు 12వ తరగతి చదివిన బాలికలు సెలవులలో 3 నెలల పాటు ఖాదియాన్‌లో ఉండటానికి వచ్చేవారు. వారి కుమార్తె ఇలా తెలిపారు. "మా అమ్మ ఆ బాలికలకు ఉదయం, మధ్యాహ్నం మరియు సాయంత్రం పవిత్ర ఖురాన్‌ను మరియు అనువాదంను నేర్పేవారు.

వారు లజ్నా ఇమాయిల్లాహ్ ఉపశాఖను చాలా గొప్పగా నిర్వహించగలిగారు. చాలా ఓర్పుతో పని ఎలా చేయాలో వారఋ ఇతరులకు నేర్పించారు. ఖిలాఫత్‌తో అనుబంధాన్ని ఏర్పరచుకోవాలని వారు ఇతరులకు కథల రూపకంలో తెలిపేవారు. ఈ కథలను వినడం ద్వారా, బాలికలు మరియు మహిళలు ఖిలాఫత్‌తో వారి అనుబంధాన్ని పెంచుకునేవారు. అతిథులకు ఆతిథ్యమివ్వడం వారి ముఖ్య లక్షణాలలో ఒకటి. వారి కుమార్తె మరల ఇలా తెలిపారు. "వారు ఎప్పుడూ మా నాన్నకు మద్దతుగా నిలిచేవారు. వారు చాలా సాధారణమైన జీవితాన్ని జీవించారు. మధ్యాహ్ననికి ప్రతిరోజు పప్పుకూరే వండేవారు. పాల కోసం మా నాన్నగారు గేదను పెంచుకున్నారు. అతిథులకు ఇంట్లో స్వయముగా సిద్ధం చేసిన వాటిని ఏ మాత్రం సంకోచించకుండా అందజేసేవారు. వారు కాలానికి అనుకూలంగా అతిథులకు పానీయాలు లేదా టీని అందజేసేవారు. తరువాత, వారి పరిస్థితి మెరుగుపడినప్పుడు, వారు అతిథులకు తగిన ఆహారాన్ని తయారు చేసేవారు. ప్రజలు వారి ఇంటిని సందర్శించడానికి వచ్చేవారు. పైగా అది తమ సొంతఇళ్ళుగా భావించేవారు. వారు ఒక మంచి భార్యగా, అన్ని వేళల్లో, కష్ట సమయాల్లో కూడా చాలా తోడుగా నిలిచారు. వారు ఎప్పుడూ ఎలాంటి డిమాండ్లు చేయలేదు. తన భర్త మియాం వసీమ్ అహ్మద్ సాహిబ్ తనకు ఇచ్చిన ఖర్చులతోనే వారు సంతోషంగా ఇంటిని నిర్వహించేవారు. ఫలితంగా, సర్వశక్తిమంతుడైన అల్లా ఆ సంపదలోనే అసాధారణమైన శుభములను అనుగ్రహించాడు. స్పష్టతగల మరియు విధివిధానాలు తెలిసిన గొప్ప మహోన్నతురాలు. మరల వారి కుమార్తె ఇలా తెలిపారు. "మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ మరణానికి ముందు " చివరిగా ఒక ప్రయాణం చేస్తున్నట్లుగా, అందుకు వారు కూడ సిద్ధమవుతున్నట్లుగా" వారు ఒక కలను చూశారు. ఆ కలలోనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు కనిపించి " ప్రస్తుతం ఇంకా మీ వీసా ఆమోదం పొందలేదు" అని తెలిపారు. అలా అల్లాహ్ దయవలన ఆ కల తర్వాత కూడా వారు చాలా కాలం జీవించారు"

2007లో మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ అనారోగ్యానికి గురయ్యారు, అయితే కొద్దికాలానికే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ఆరోగ్యాన్ని పునరుద్ధరించాడు. కోలుకున్న తర్వాత, వారు హైదరాబాద్ జమాత్‌ను సందర్శించాలని కార్యక్రమమును ఏర్పాటుచేసి, తనతో పాటు తన భార్యను కూడా తీసుకెళ్లారు. ఆ సందర్భంలో అమతుల్ ఖుద్దూస్ సాహిబా పైన పేర్కొన్న కలను చూసి, బహుశా ఇవే మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ గారి చివరి క్షణాలేమో అని భయపడ్డారు. ఆ సమయంలో, వారు ఆరోగ్యంగా మరియు క్షేమంగా ఉన్నారు. కానీ వారు ఖాదియన్‌కు తిరిగి వెళ్ళాలని పట్టుబట్టారు. వారు ఖాదియాన్‌కు తిరిగి వచ్చిన తర్వాత మరోసారి అనారోగ్యానికి గురయ్యారు. అలా వారు ఆ అనారోగ్యంతోనే మరణించారు.

అమతుల్ ఖుద్దూస్ సాహిబా గారి చివరి వయస్సులో దృష్టిని కోల్పోయారు. మరియు వినికిడి యంత్రాన్ని కూడా ఉపయోగించేవారు. వారు తమ వినికిడిని కోల్పోయినా కూడ ఆ సమయాన్ని సంతృప్తిగా గడిపారు. ఎప్పుడూ కృతఘ్నత చూపలేదు. ఎవరైనా వారి ఆరోగ్యం గురించి ఆరా తీసినప్పుడు అల్ హందులిల్లాహ్ అని సమాధానం ఇచ్చేవారు. నేను ముందుగా పేర్కొన్నట్లుగా, జమాఅత్ కోసం ఐరోపాలో రెండు కొత్త ప్రధాన కార్యాలయాలను కొనుగోలు చేసే క్రమంలో కూడ వారు వెంటనే తమ ఆభరణాలన్నింటినీ విరాళంగా ఇచ్చారు. వర్తమాన ఖలీఫా ఏ ప్రోత్సాహ ప్రకటన చేసినా కూడ ఖాదియాన్ నుండి ఎల్లప్పుడూ మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ మరియు వారి శ్రీమతిగారే మొదటి సహకారులుగా నిలిచేవారు. మరల వారి కుమార్తె ఇలా తెలిపారు. "మేము పవిత్ర ఖురాన్ పఠిస్తున్నప్పుడు ఏదైన తప్పు చదివినచో, మా అమ్మ వేరే గదిలో ఉన్నా, మరొక్కచోట ఉన్నా మమ్మల్ని సరిదిద్దేది. నిజానికి వారు ఖుర్ఆన్‌ను కంఠస్థం చేయకున్నను వారు ఖురాన్‌ను జ్ఞాపకం ఉంచుకున్నట్లుగా అనిపించేది. వారు పవిత్ర ఖురాన్‌ను క్రమం తప్పకుండా చదవడం ద్వారా బహుశా దానిని గుర్తు చేసుకోగలిగి ఉండవచ్చును. మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ ఏతికాఫ్ కూర్చున్నప్పుడు వారికి భోజనం పంపిస్తూ ఏతికాఫ్ కూర్చున ఇతర పేదవారికి కూడ భోజనం పంపించేవారు. అలాగే వారు అక్కడి బోర్డింగ్ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు మరియు మౌల్వీలకు కూడ ఆహారంను పంపించేవారు. వారు ఇతరుల మంచి చెడులను చాలా బాగా చూసుకునేవారు. వారు అనారోగ్యంతో ఉన్నా, జ్వరంతో ఉన్నా లేదా మరేదైనా పరిస్థితిలో ఉన్నా, ఇతరుల సంతోషంలో మరియు దుఃఖ సమయాల్లో తప్పకుండా వారి ఇంటికి వెళ్ళి వారిని పలకరించేవారు. ఖాదియాన్‌లో, వివిధ స్థాయిలకు చెందిన వ్యక్తులు ఉన్నారు. వారు వారి అమ్మాయిలకు బట్టలు కుట్టడం నేర్పించేవారు. పెళ్లి రోజున పెళ్ళి కూతురిని కూడ చేసేవారు. అందరితో స్నేహపూర్వకముగా జీవించే ఒక సంస్కృతిని వారు ఏర్పాటు చేశారు. 2005లో, రబ్వాలోని లజ్నా ఇమాయిల్లాహ్ సార-ఎ-మస్రూర్‌ను నిర్మించారు. అది పెద్ద భవనం. ఆ సమయంలో కూడ వారు తమ పేరుతో చందా ఇవ్వకుండా, తన భర్త పేరుతో 1,00,000 రూపాయల చందాను అందించారు.

వారి కుమార్తె మరల ఇలా తెలిపారు. "విభజన తరువాత, రతన్ బాగ్, లాహోర్ మరియు రబ్వాలోని మట్టి ఇళ్లలో ఉన్నప్పుడు, వారు హజ్రత్ అమ్మ జాన్ రజికు పవిత్ర ఖురాన్ చదివి వినిపించారు. హజ్రత్ అమ్మ జాన్ రజి ఇతరులతో మల్ఫుజాత్ ను చదువించుకొని వినేవారు. అలా వాటిని కూడ వినిపించే భాగ్యం వారికి (అమతుల్ ఖుద్దూస్ సాహిబా గారికి) లభించింది.

వారి చిన్న కుమార్తె అమతుల్ రవూఫ్ ఇలా తెలిపారు. "షా జీ బైత్-ఉల్-రియాజత్‌లో ఉండేవారు, ఇతార్ దిన్ సాహిబ్ ఎర్ర బిందువుల సంఘటన జరిగిన గదిలో ఉండేవారు మరియు హఫీజ్ సాహిబ్ హజ్రత్ అమ్మాజాన్ రజి గారి పెద్ద గదిలో ఉండేవారు. వీరు ముగ్గురు వ్యక్తులు. అనంతరం భాయ్ అబ్దుర్ రహీం సాహిబ్ కూడా అక్కడే బస చేశారు. ఇంట్లో ఏది వండినా వారికి పంపేవారు. బైత్-ఉల్-దువాలో మహిళల సందర్శన సమయం ముగిసిన తర్వాత, మహిళలు ఇంట్లోకి వచ్చేవారు. ఇల్లు ఎల్లప్పుడూ తెరిచి ఉంటుంది. సందర్శించడానికి అంటు ఎటువంటి పరిమితులు లేవు. డోర్‌బెల్ కూడా లేదు. మహిళలు సులభంగా వచ్చేవారు. మరల ఇలా చెప్పారు. "మీర్జా వసీమ్ అహ్మద్ సాహిబ్ మరణించినప్పుడు మరియు ఇనామ్ గౌరీ సాహిబ్ నజీర్-ఎ-అలాగా నియమితులైనప్పుడు, మా అమ్మ పూర్తి విధేయతను ప్రదర్శించింది. ప్రతి పనిలో జమాఅత్ ప్రక్రియ ప్రకారం అభ్యర్థనలు పంపించేవారు. వారు తన జీవితకాలంలోనే చందా వసియత్‌ను మరియు చందా ఆస్తి భాగాన్ని చెల్లించారు. తహ్రీక్-ఎ-జదీద్ పథకం కోసం దఫ్తర్ అవ్వల్‌లో పాల్గొన్నారు. వారు తమ పిల్లలను నమాజ్‌లను ప్రారంభ సమయంలోనే చేయమని సలహా ఇచ్చేవారు. ఎందుకంటే ప్రళయం రోజున మొదట నమాజ్‌ను గూర్చియే ప్రశ్నించడం జరుగుతుంది అని, ఒకవేళ ఆ లెక్క సరిగా ఉన్నచో మిగిలినవి అన్ని సరిగ్గా ఉంటాయాని తెలిపేవారు.

మరల ఇలా తెలిపారు. "వారు చాలా మంది అమ్మాయిలను పెంచి పెద్దచేశారు. వారిని మంచిగా పెంచడమే కాకుండా మంచి క్రమశిక్షణను కూడ ఇచ్చారు. ముందుగా వారికి పవిత్ర ఖురాన్‌ను ఎలా పఠించాలో నేర్పించారు. ఆ తరువాత దాని అనువాదంను నేర్పించారు. ఆపై వారి వివాహాలు కూడ చేశారు. బీహార్ రాంచీకి చెందిన ఒక వ్యక్తి తన కుమార్తెతో సహా అహ్మదీయత్‌ను స్వీకరించాడు. అతను చాలా వృద్ధుడు. తన కూతుర్ని మా అమ్మ దగ్గరికి తీసుకొచ్చి, 'నేను ఎంతకాలం బతుకుతానో నాకు తెలియదు. నా మరణానంతరం, ఈ అమ్మాయి సోదరులు ఆమెను చంపుతారు, కాబట్టి ఆమెను మీ సంరక్షణలోకి తీసుకోమని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.' అని అన్నాడు. ఆ సమయంలో, ఆ అమ్మాయి వయస్సు సుమారు 25 సంవత్సరాలు. "ఆ అమ్మాయికి భాష తెలియకపోయినా, చదువుకోకపోయినా, ఆ వయసులో మా అమ్మ ఆమెకు పవిత్ర ఖురాన్ మరియు దాని అనువాదం ఎలా చదవాలో నేర్పింది. ఆమె పెళ్లి కూడా చేసింది.

తొలినాళ్లలో వారి ఆర్థిక స్తోమత చాలా తక్కువగా ఉండేది. ఒక దర్వేష్ కుమార్తె వివాహం చేయవలసి వచ్చినప్పుడు, మా అమ్మ తన స్వంత ఆభరణాలను బదులుగా ఇచ్చి, వధువుకు నచ్చినంత కాలం వాటిని ఉపయోగించుకోవచ్చుని, ఆ తర్వాత తిరిగి ఇవ్వమని చెప్పింది. ఆ తరువాత మరొక దర్వేష్ కుమార్తే వివాహానికి మరల ఇచ్చేవారు. ఆ విధముగా చాలా మంది అమ్మాయిలు మా అమ్మ గారి ఆభరణాల నుండి ప్రయోజనం పొందారు. ఎందుకంటే, దర్వేష్‌ల ప్రారంభ కాలంలో, దర్వేష్‌ల పరిస్థితులు అంత బాగా లేకుండెను. అయితే తర్వాత వారి పిల్లలు విదేశాలకు వెళ్లి సంపాదన ప్రారంభించడంతో వారి పరిస్థితులు చక్కబడ్డాయి. వారు డబ్బు సంపాదించడం ప్రారంభించినప్పుడు, వారు తమ వద్ద ఉన్న పొదుపులను ఇంటికి తిరిగి పంపించేవారు. వారి కుటుంబాలు తమ స్వంత ఇళ్లను సురక్షితం కాదని భావించినందున ఆ డబ్బును మా అమ్మ వద్ద జాగ్రతగా భద్రపర్చుకునేవారు. మరల

వారి కుమార్తే ఇలా తెలిపారు. "మా అమ్మ తమ అలమారిలో ఆ వస్తువులను భద్రంగా దాచేవారు. కొందరివి నగలు, మరికొందరివి డబ్బు ఉండేవి. "నేను చాలా విభిన్నమైన వస్తువులను భద్రపర్చుతుండగా చూశాను. ఎవరైనా తమ వస్తువులను తిరిగి తీసుకోవడానికి వచ్చినప్పుడు, వాటిని అలమారిలో ఎక్కడి నుండి తీసి ఇవ్వాలో తెలిపేవారు. ఎవరికైన వారి వస్తువులను తిరిగి ఇస్తున్నప్పుడు మీరు నా ముందు ఒక ఆయా వస్తువులను చూసుకోండి అని అనేవారు. వస్తువులు అన్ని ఉన్నాయి అని వారు సమాధానం ఇచ్చినప్పుడు సంతృప్తి చెందేవారు. అప్పట్లో పేదరికం ఉండేది. కొంతమంది బాలికలు, వారి ప్రాథమిక విద్యను పూర్తి చేసిన తర్వాత, తదుపరి విద్యను అభ్యసించినచో పర్వాలేదు, కాని అభ్యసించనిచో వారిని తమ ఆఫీసుకు పిలిపించి వారితో మహిళ శాఖకు చెందిన పనులను చేయించేవారు. ఆపై పెళ్లి సమయం వచ్చేంత వరకు ఖాళీగా కూర్చోకూడదని చెప్పేవారు. అధికారిక కార్యాలయం లేనందున, వారు తన ఇంటిలో ఒక చిన్న కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అక్కడే వారు పాఠశాల పనులను కూడా చేసేవారు. అక్కడ కొంచెం హడావిడిగా ఉండేది. అయినా కూడ వారు తమ పనిని సంతోషంగా కొనసాగిస్తుండేవారు. సేవలందించుటకు వచ్చే ఏ అమ్మాయికైనా వారు గొప్పగా ఆతిథ్యం అందించేవారు. భోజన సమయంలో భోజనం సిద్ధముగా లేకున్నచో టీ, బిస్కెట్స్‌ను ఇచ్చేవారు. అదేవిధంగా, వారు భోజన సమయంలో టేబుల్ ఎలా అలంకరించాలి అని యువతులకు నేర్పించేవారు. సంపన్నుల కుటుంబాలలో వివాహం అయినచో మిమ్ములను ఎవరు కూడ అజ్ఞానులు అని పిలువకూడదు అని నేర్పించేవారు. వారు ఇచ్చిన శిక్షణల వలన ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదు. చాలా మంది యువతులు, మహిళలు మేము కూడ వారి వద్దనే శిక్షణను పొందాము, ఫలితముగా అత్తవారింటిలో ఎలాంటి ఇబ్బందులు రాలేదు అని వ్రాసారు. అదే విధముగా చాలా మంది అమ్మాయిలకు వారే స్వయముగా పెళ్ళి సామాగ్రిని ఏర్పాటు చేశారు.

పండుగ రోజున దర్వేష్‌ల కుటుంబాలకు చెందిన వితంతువులకు వారే స్వయముగా వెళ్ళి పండుగ బహుమతులను అందించేవారు. మిర్జా వసీం అహ్మద్ సాహెబ్ గారు కూడ తోడుగగా వెళ్ళేవారు. ఒకవేళ వారు ఏదైన పనిలో నిమగ్నమై ఉన్నచో వారు ఒక్కరే స్వయముగా వెళ్ళేవారు. వారి కుమార్తే మరల ఇలా తెలిపారు. "రబ్వాలో ఎవరో చాలా విలాసవంతమైన ఇంటిని నిర్మించారని ఒకరు వారితో ప్రస్తావించగా, అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. 'నేను అల్లాతో ఒక విషయంను కోరుకునేదానిని, నాకు ఖాదియాన్‌లో శుభప్రదమైన ఇంటిలో నివసించే అవకాశం లభించింది. ఆ ఇంటిలో నివసించే భాగ్యము లభించింది. ఇక్కడికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి కోడలిగా వచ్చే అవకాశం లభించింది. ఇదే నాకు చాలా గొప్ప విషయం. కాని నాకు మాత్రం స్వర్గములో ఒక ఉన్నతమైన ఇంటిని అనుగ్రహించుము అని దుఆ చేసేవారు.

ఇది ఒక విశ్వాసి యొక్క లక్షణం – వారు ప్రాపంచిక ఆకర్షణల పట్ల ఉ దాసీనంగా ఉంటారు.

హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ రజిను గూర్చి అమతుల్ ఖుద్దూస్ సాహిబా ఇలా వ్రాశారు, "నాకు చిన్నతనం నుండి పరిశుభ్రత అంటే చాలా ఇష్టం కాబట్టి, మీర్ సాహిబ్ తమ గదిని నాతో కాకుండా మరెవరితో కూడ శుభ్రం చేయించేవారు కాదు. ఎందుకనగా నేను వారి వస్తువులను వారు ఎక్కడైతే పెట్టుకున్నారో వాటిని శు భ్రం చేసి నేను కూడ అక్కడే సర్ధి పెట్టేదానిని. వారి నోట్స్, వారి పుస్తకాలు, వారి కాగితాలు వంటివి. అందుకే వారు అమతుల్ ఖుద్దూస్ కాకుండా మరెవరు కూడ నా గదిలోకి రావద్దు అని చేప్పేవారు. "

కొంతమంది అమ్మాయిలు అబ్దుర్ రెహ్మాన్ జట్ సాహిబ్ నుండి కూడ పవిత్ర ఖురాన్ చదవడంను నేర్చుకునేవారు. ఆ తరువాత పదవ తరగతి పరీక్షలు వ్రాసిన బాలికలను మీరు ఖుర్ఆన్ అనువాదంను చదవడం ప్రారంభించారా? అని వారు బాలికలను అడిగేవారు. మరల వారి కుమార్తే ఇలా తెలిపారు. "అమ్మాయిలు తమ పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించినప్పుడు, వారు మా అమ్మ వద్దకు వచ్చి పవిత్ర ఖురాన్ అనువాదం నేర్చుకునేవారు. ఒకేసారి మూడు తరగతులు కొనసాగుతుండేవి. వారికి మూడు సంవత్సరాలలో పవిత్ర ఖురాన్ యొక్క మొత్తం అనువాదాన్ని నేర్పించేవారు. దానితో పాటు వ్యాకరణాన్ని కూడా వారికి నేర్పుతుండేవారు. చాలా మంది – స్త్రీలు మరియు బాలికలు వారు తమకు ధర్మశాస్త్ర చట్టాన్ని (ఫిఖ్అ) కూడా నేర్పించారని నాకు వ్రాశారు.

ఖుర్ఆన్‌మజీద్‌ను తప్పకుండా నేర్చుకోవాలి అని వారు ప్రోత్సహించేవారు. ఏ యువతి కూడ ఖురాన్‌ను నేర్చుకోకుండా వెళ్ళకూడదు అని వారు చాలా తపన పడేవారు. వారు తహజ్జుద్ నమాజ్‌ను క్రమం తప్పకుండా చదివేవారు. వారు చివరి అనారోగ్యంలో, తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు కూడా, తహజ్జుద్‌ను సల్పడానికి సమయానికి మేల్కొలపండి అని చెప్పేవారు. వారికి సామర్థ్యం ఉన్నంత కాలం వారు తమ ఉపవాసాలను కొనసాగించారు. రంజాన్‌లో, ముఖ్యంగా, వారు తరావీహ్ నమాజ్‌ల కోసం మసీదుకు వెళ్ళుతుండేవారు. మిగిలిన సమయాల్లో వారు ఇంట్లో నమాజ్‌లు చేసుకునేవారు. కానీ రంజాన్ మాసంలో వారు ప్రత్యేకించి నమాజ్‌ల కోసం మసీదుకు వెళ్లేవారు.

వారికి ఖిలాఫత్ పట్ల ప్రగాఢమైన అభిమానం ఉండేది. వారు ఇప్పటి ఖలీఫాకు లేఖలు రాసేవారు. వారి కుమార్తె ఇలా తెలిపారు. "ప్రతిస్పందనగా, వారు ఆనందాన్ని వ్యక్తపరిచే ప్రత్యుత్తరాన్ని పొందినట్లయితే, చూడండి ఖలీఫా హర్షం వ్యక్తం చేశారని ఆ సంతోషాన్న మాతో పంచుకునేవారు.

1991లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు ఖాదియన్‌ని సందర్శించినప్పుడు, వారు స్వయంగా హుజూర్ రహ్మగారి కోసం గదిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా, 2005లో, నేను మళ్లీ ఖాదియన్‌ను సందర్శించినప్పుడు, వారే స్వయంగా మా గదిని ఏర్పాటు చేశారు. అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. బెడ్‌ను సెట్ చేశారు. ఇతర ఏర్పాట్లతో పాటు చాలా చిత్తశుద్ధితో ఈ పనులను చేశారు. మా కోసం వేరుగా ఆహారం వండించమని నేను పదే పదే కోరినప్పటికి వారు మాత్రం ప్రతి రోజు మా నుండి కూడ మీకు ఒక రకమైన వంటకం పంపిస్తాము అని పట్టుబట్టారు. అలా వారు ఒక రకమైన వంటకాన్ని పంపించేవారు. చాలా జాగ్రతగా వండి పంపించేవారు. మరల వారి కుమార్తే ఇలా తెలిపారు. " మా తండ్రి మృతి చెందిన తరువాత ఒకరోజు మా అమ్మా నమాజ్‌లో ఏడుస్తూ ఈ క్రింది పదాలలో ఇలా దుఆ చేశారు.ఆ దుఆను హజ్రత్ అమ్మా జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మృతి చెందిన సమయంలో చేశారు. ఓ అల్లాహ్! వారు మమ్ములను విడిచి వెళ్ళుతున్నారు. కాని నీవు మమ్ములను వదిలి పెట్టకుము. మరల ఇలా తెలిపారు. ఆ దుఆ ఆమోదించబడిందని నేను ఖచ్చితముగా విశ్వసించాను, చూశాను. ఎందుకనగా ఆ తరువాత మాకు వీసా లు లభించాయి. పిల్లలందరి వివాహాలలు పాకిస్తాన్‌లో జరిగినందున అందరికి మల్టిప్లై వీసాలు లభించాయి. రాకపోకలు కొనసాగాయి. వారు ఒంటిరిగా ఉన్నారనే ఆలోచన కూడ వారికి కలుగలేదు. వారి కుమార్తేలు వారి వద్దకు వచ్చిపోతూ ఉండేవవారు.

వారి కుమారుడు ఇలా తెలిపారు. " చాలా మంది అతిథులు ఎక్కువగా దారుల్ మసీహ్‌లోనే ఉండేవారు. కావున మా అమ్మగారే పదకొండు మరియు పన్నెండేళ్ల వయస్సు ఉన్న పిల్లలకు, గదులకు వేడి నీటిని ఎలా అందించాలో మరియు అతిథుల అవసరాలను ఎలా తీర్చాలో శిక్షణ ఇస్తుండేవారు. అదే విధంగా, మియాం వసీమ్ అహ్మద్ సాహిబ్‌కు ప్రభుత్వ అధికారులతో పరిచయాలు ఉన్నాయి, కాబట్టి వారు ఆయా అధికారుల శ్రీమతులకు జమాఅత్‌ను గూర్చి పరిచయం చేసి, ఆ తర్వాత వారితో సన్నిహితంగా ఉండేవారు.

సత్నామ్ సింగ్ బజ్వా అక్కడ ప్రముఖ రాజకీయ నాయకుడు. దేశ విభజన తరువాత, అతను పాకిస్తాన్ నుండి భారతదేశానికి వెళ్ళాడు. ప్రస్తుత పార్లమెంటు సభ్యుడిగా ఉన్న పర్తబ్ సింగ్ బజ్వా గారి తండ్రి. అమతుల్ ఖుద్దూస్ సాహిబా గారి కుమారుడు ఇలా తెలిపారు. "అతని భార్య కూడా మా ఇంటికి తరచుగా వచ్చేది. ఆమె కూడ తన వస్తువులను మా అమ్మ దగ్గర ఉంచుకుంటుంది. ఒకసారి, ఆమె భద్రంగా దాచడానికి ఒక వస్తువును ఇచ్చింది. ఆపై మీరు దానని చూశారా? అని మా అమ్మ గారిని అడిగింది. అందుకు మా అమ్మగారు " మీ వస్తువును నేను ఎలా చూస్తాను. ఆ వస్తువు సరిగా ఉన్నదా లేదా అని మీరే చూసుకోండి" అని సమాధానం ఇచ్చారు.

పేదలమంచి చెడులను బాగా చూసుకునేవారు.

మరల వారి కుమారుడు ఇలా తెలిపారు. "ఒకసారి వారు ఒడిశాలోని ఒక గ్రామాన్ని సందర్శించడానికి వెళ్ళారు. ప్రజలకు ఇవ్వడానికి వారి వద్ద ఏమీ లేకుండెను. పిల్లలమైన మేము కూడ మా అమ్మగారితో వెళ్ళాము. కావున పిల్లలమైన మా బట్టలను వారు ప్రజలలో పంచిపెట్టారు. తద్వారా వారు ఆయా దస్తువులను ధరించారు. ఎందుకనగా అక్కడి ప్రజలు చాలా పేదరికంలో ఉన్నారు. వారు మరల ఇలా తెలిపారు. "మా అమ్మ చిన్నపిల్లలకు హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇషాక్ సాహిబ్ రజి గారి అనువాదం ఆధారంగా రూపొందించబడిన ఖుర్ఆన్ ద్వారనే ఖుర్ఆన్ పారాయణంను మరియు అనువాదంను నేర్పించేవారు. ఖుర్ఆన్ యొక్క ఈ ప్రత్యేక కాపీని హజ్రత్ అమ్మ జాన్‌రజి గారు మా అమ్మ గారికి బహుమతిగా అందించారు."

వారి అల్లుడైనా ఇబ్రహీం మునిబ్ గారు ఇలా తెలపారు. మియాం వసీమ్ అహ్మద్ సాహిబ్ మరణానంతరం కూడ మా అత్తగారు ఖాదియాన్‌లో పదేళ్లు నివసించారు. తీవ్ర అస్వస్థతకు గురైన తర్వాత, వారిని వారి కుమార్తెలు రబ్వాకు తీసుకువచ్చారు. అల్లాహ్ దయతో, వారి వీసా కూడా పొడిగించబడింది. అయినప్పటికీ, వర్తమాన ఖలీఫా నుండి అనుమతి లభించినచో పర్వాలేదు కాని సాధారణముగా వారు ఎప్పుడూ ఖాదియన్‌ను ఎక్కువ కాలం విడిచిపెట్టకూడదని నిర్ణయించుకున్నారు. మొత్తానికి వారు అనుమతి కోసం నాకు లేఖ వ్రాసారు. అందుకు నేను మీరు కోరుకున్నంత సమయం ఉండవచ్చునని అనుమతిని ఇచ్చాను. పాసుపోర్టు మరియు

**అహాదీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

**అహాదీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

వీసాలను పొడిగించుకుంటూ అక్కడే కొంత కాలం వరకు ఉన్నారు.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి గారు వారు ఖాదియాన్‌కు బయలుదేరినప్పుడు వారితో మీరు ఖాదియాన్‌లోని హిందువుల వీధులకు వెళ్ళకూడదు, ఎందుకనగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను దూషించారు అని చెప్పారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి గారి సూచనలను ఎంత పటిష్టముగా పాటించారనగా, తరువాత పరిస్థితులు మెరుగుపడ్డాయి, మరియు స్థానిక ప్రజలు మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ప్రారంభించారు. చాలా మంది జల్సాకు కూడ హాజరయ్యే వారు. చాలా మంది అహ్మదీయులు కూడా అక్కడికి వెళ్ళేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కుటుంబీకులు కూడ ఖాదియాన్‌కు వెళ్ళేవారు. అయినా కూడ 70 సంవత్సరాల పాటుగా ఖదియాన్‌లోని హిందువుల వీధులకు వెళ్ళలేదు. షాపింగ్ చేయడానికి కూడ అమృత్‌సర్‌కు వెళుతుండేవారు.

వారి మనవరాలు ఇలా వ్రాసారు. "ఖాదియన్‌కు చెందిన చిన్న పిల్లలు వారిని (నాని అమ్మి ) అమ్మమ్మ అని పిలిచేవారు. ప్రతి ఒక్కరితో వారు ఒక అమ్మమ్మ వలె గొప్ప ప్రేమ మరియు ఆప్యాయతలను చూపించేవారు." మరల వారి మనమరాలు ఇలా వ్రాసారు. "ఒకసారి వారు ఆరోగ్యం క్షీణత కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. సాయంత్రం, కొంతమంది మహిళలు సుదూర జమాత్ నుండి వారిని కలవడానికి వచ్చారు. ఇంట్లో పెద్దలు ఎవరూ లేకపోవడంతో, నాని విశ్రాంతి తీసుకుంటోందని నేను చెప్పాను. అందుకు వారు దుఆకు చెయమని ఒక చిన్న చీటీ ఇచ్చి వెళ్లిపోయారు. మా అమ్మమ్మ మేల్కొన్నప్పుడు, ఇద్దరు మహిళలు వారిని చూడటానికి వచ్చినట్లు నేను తెలియజేసాను. వారు వెంటనే ఆ చీటిని తెప్పించి వారి కోసం దుఆలు చేశారు. ఆపై ఎవరికో ఫోన్ చేసి ఆ చీటీలో ఉన్న దానికి అనుగుణముగా అమలు చేయమని చెప్పారు. ఆపై వారు నాతో ఇలా అన్నారు. 'ప్రజలు ప్రేమతో, మీ తాతని కలవడానికి సుదూర ప్రాంతాల నుండి వస్తారు, మీ తాతా గారు వారిని అలా తిరిగి వెళ్ళనిచ్చేవారు కాదు. కావున మీరు కూడా అతిథులను సత్కరించి, వారిని కూర్చోబెట్టి, మీరు నాకు తెలియజేసి ఉండాలి.' మా అమ్మమ్మ ఈ విషయాన్ని నాకు చాలా ప్రేమగా వివరించింది, ఇది నేటికీ నా జ్ఞాపకంలో నిలిచిపోయింది.

వారి మనవడు సయ్యద్ హషీర్ ఇలా తెలిపారు. "నేను మురబ్బిని అవుతున్నాను కావున నాకు సలహాలు ఇవ్వమని నేను వారిని అభ్యర్థించాను. (అతను ప్రస్తుతం జామియా కెనడాలో చదువుతున్నాడు.) అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. వర్తమాన ఖలీఫా అన్ని రకాలుగా సలహాలను స్వీకరిస్తున్నారు. అందుచేత నేను మీకు ఎలాంటి సలహా ఇవ్వనవసరం లేదు. వర్తమాన ఖలీఫా మాటలు శ్రద్ధగా విని వాటి ప్రకారం నడుచుకో.' ఆపై నాతో ఇలా అన్నారు. రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక రబ్బి ఫహ్ఫజ్ని వన్‌సుర్‌ని వర్‌హమ్‌ని అనే దుఆను అధికముగా పఠించుము. ఆ తరువాత ఫోన్ లో కూడ నీ వక్ఫ్ బాధ్యతల పూర్తిగానెరవేర్చమని మరియు ఖిలాఫత్‌కు నిజమైన సహాయకుడిగా మారమని ఎల్లప్పుడూ నాకు సలహా ఇస్తుండేవారు.

చాలా మంది ముస్లిమేతరులు వారి అంత్యక్రియలకు హాజరై వారిని ఎంతో గొప్పగా కొనియాడారు. వారిలో ఫతే జంగ్ సింగ్, పంజాబ్ అసెంబ్లీ మాజీ సభ్యుడు కూడ ఉన్నాడు. అతని బాల్యం వారి ఇంట్లోనే మరియు వారి సంరక్షణలోనే గడిచింది అని పేర్కొన్నాడు. మృతదేహాన్ని స్వీకరించేందుకు వాఘా బోర్డర్‌కు కూడా వెళ్లారు. తన తల్లిని రెండోసారి సమాధి చేసినట్లుగా ఉందని కూడ అన్నారు. వారు బాల్యంలో వారి ఇంటికి వెళ్లేవారని, వారు అతనికి అన్నపానియాలను అందించేవారని, బాగుగా చూసుకునేవారని కూడ తెలిపారు.

ఆమె మనుమరాల్లో ఒకరైన మాలా ఇలా తెల్పింది. "ఖిలాఫత్ పట్ల వారికున్న ప్రేమ మరియు విధేయత మాకు ఆదర్శం. వారి మరణించినప్పటి నుండి, వందలాది మంది ప్రజలు తమ సంతాపాన్ని తెలియజేయడానికి ఫోన్ చేస్తున్నారు. ఆ తరువాత కొంత కాలం ఖాదియాన్‌లో ఉండడానికి వెళ్ళింది. అక్కడ ఖాదియాన్‌లో ఉన్నప్పటి విషయాలను ఇలా వ్రాసింది. ఖాదియాన్ ప్రజలు వారిని చాలా బాగా అభిమానించేవారు. అమ్మమ్మ కూడ ఖాదియాన్ ప్రజలను చాలా అభిమానించేవారు. 2008లో వారు నాకు ఒక లేఖ వ్రాసారు. 2008లో నేను ఖాదియాన్‌కు వెళ్లాల్సి ఉండగా అప్పటి పరిస్థితుల కారణంగా పర్యటన రద్దు చేసుకుని ఢిల్లీ నుంచి తిరిగొచ్చానని.. ఆ అవకాశం వస్తుందో లేదో తెలియక చాలా బాధపడ్డానని వారు ఆలేఖలో పేర్కొన్నారు.

ఆబిద్ ఖాన్ గారు ఇలా తెలిపారు. వారు ఇక్కడ నివసిస్తున్న అమతుల్ ఖుద్దూస్ సాహిబా గారి ఒక మనవరాలి భర్త. ఒక వ్యక్తి తన అంకితభావజాలాన్ని ఏ విధముగా నెరవేర్చాలో వారు తమ ఆదర్శవంతమైన నడవడిక ద్వారా చూపించారు. చాలా దయగల స్వభావులు, కానీ ఒకే ఒక సందర్భంలో వారు చాలా గంభీరంగా మాట్లాడటం నేను చూశాను. ఆ సందర్భము ఖాదియాన్‌లోని ఒక అమ్మాయి వివాహంలో చోటు చేసుకున్నది. ఆ సమయంలో వారు (అంటే, సాహిబ్జాదీ అమతుల్ ఖుద్దూస్ సాహిబా) అస్వస్థతకు గురైనారు. తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని చూసిన తర్వాత, మీరు ఆ వివాహంనకు రాలేక పోతున్నాను అని సమాచారం అందించి విశ్రాంతి తీసుకోండి అని సలహా ఇచ్చాను. అప్పుడు వారు గంభీరంగా 'మాలా, నేను పెళ్లికి తప్పకుండా హాజరవుతాను. ఖాదియాన్ ప్రజలతో నాకు ఉన్న అనుబంధంను గూర్చి నీకు తెలియదు అన్నారు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఖాదియన్‌కు చెందిన డాక్టర్ బషీర్ అహ్మద్ నాసిర్ భార్య అఖీలా ఇఫ్ఫత్ సాహిబా ఇలా తెలిపారు. "నాసిరత్ మరియు లజ్నా ఉపశాఖ అధ్వర్యంలో వారు ఎల్లప్పుడూ ఖాదియన్‌లోని దర్వేష్‌లభార్యలను మరియు దర్వేష్‌ల కుమార్తెలకు మార్గనిర్దేశం చేస్తుండేవారు. ఎంతో నేర్పుతో పాలనా పరమైన వ్యవహారాలను నెరవేర్చేవారు. వారితో కలిసి పని చేస్తున్నప్పుడు ప్రజలు వారి ప్రేమను, ఆప్యాయతను, మద్దతును, గౌరవంను మరియు అభిమానాన్ని అనుభవించేవారు. భవిష్యత్ తరాల వారి వరకు కూడ శాఖలకు చెందిన వివిధ పనులు మరియు బాధ్యతలను గూర్చి శిక్షణను అందించాలని వారు ఎల్లప్పుడూ కోరుకునేవారు. వారు చాలా విశ్వసత నీయత కల్గినవారు మరియు వ్యవస్థీకృత తత్వం గలవారు. వారు ఏ పని ప్రారంభించినా చాలా సునాయాసంగా పూర్తిచేసేవారు. వారు మాకు పవిత్ర ఖురాన్ పారయణంతో పాటు అనువాదంతో పాటు నేర్పించారు. మరియు మాకు ఫిఖ్ ఇస్లామిక్ న్యాయశాస్త్రం కూడా నేర్పించారు. వారి వద్ద శిక్షణ పొందిన యువతులు నేడు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నారు మరియు వారు ఎక్కడ ఉన్నా జమాత్‌కు సేవ చేస్తున్నారు.

హైదరాబాద్ దక్కన్‌కు చెందిన బుష్రా ముబారికా సాహిబా మాట్లాడుతూ, "వారితో మాకు చాలా కుటుంబపరమైన అనుబంధం ఉంది. జల్సా సాలానలో వారు అర్ధరాత్రి వరకు నిలబడి అతిథుల ఆతిథ్యాన్ని స్వయంగా పర్యవేక్షించేవారు. వారికి భోజనం, పానీయం మరియు ఇతర సౌకర్యాలను అందేలా చూసేవారు. అంతేగాకా ఈ అతిథులు మన అతిథులు కాదు, వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులు అని పేర్కొనేవారు. ప్రతి చిన్న విషయాన్ని కూడ పర్యవేక్షించేవారు" అని అన్నారు.

అదేవిధంగా, ఖలీద్ అల్లాదీన్ సాహిబ్ భార్య సాజిదా తన్వీర్ సాహిబా ఇలా పేర్కొన్నారు. "వారు భారతదేశంలోని లజ్నా సభ్యులందరికీ తల్లిలాంటివారు. పాలిచ్చే పసికందును వేలితో పట్టుకుని ఆ తల్లి ఏ విధముగా అన్ని రకాల ప్రాథమిక మర్యాదలను మరియు నైతిక లక్షణాలను నేర్పిస్తుందో అదే విధముగా హజ్రత్ ఆపా జాన్ గారు అన్ని రకాల మరియు అన్ని రంగాలలో మాకు శిక్షణలు ఇచ్చారు. ఫలితముగా మేము మరియు మా పిల్లలు కూడ ఎల్లప్పుడు వారికి ఎప్పటికీ కృతజ్ఞులమై ఉంటాము.

ఖాదియన్ నుండి మరియు వారితో అనుబంధం ఉన్న మహిళలందరి నుండి నాకు లెక్కలేనన్ని లేఖలు వచ్చాయి. అలాగే ఖాదియాన్‌లో చాలా కాలంగా ఉంటున్న వారందరి మగ పిల్లలు కూడా తమను తల్లిలా పెంచారని వ్రాసారు.

నేను ముందుగా తెల్పినట్లుగా వారి పిల్లలు కూడా ఖిలాఫత్‌తో వారికి ఉన్నటువంటి అనుబంధాన్ని ప్రస్తావించారు. ఇతర మహిళలు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి పట్ల వారు చూపిన వినయం మరియు అసాధారణ విధేయతను వారు అదే విధముగా కొనసాగించారు. నాతో కూడా అదే బంధాన్ని కొనసాగించారు. వారు ఒక రోల్ మోడల్. వారు నన్ను ఇక్కడ కలిసినప్పుడు కూడ ఎంతో గౌరవంగా మరియు మర్యాదగా కలిశారు. నేను 2005లో ఖాదియాన్‌కు వెళ్లినప్పుడు, వారు అతిథుల ఆతిథ్యంపై చాలా శ్రద్ధ చూపించారు. ఆ తరువాత ప్రతి సమావేశంలో సంతోషించేవారు. వారి ముఖంలో ఆ ఆనందం ఎంతో స్పష్టంగా కనిపించేది. 2005లో వారు అనారోగ్యంతో ఉన్నప్పటికీ, నేను బయలుదేరుతునప్పుడు, వారు ఖాదియాన్ నుండి ఢిల్లీకి వచ్చారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి స్థాయిని పెంచునుగాకా! వారి పుణ్యకార్యాలను కొనసాగించేలా వారి పిల్లలను అనుగ్రహించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఖాదియాన్ ప్రజల పట్ల వారికున్న ప్రేమను ఒకరికొకరు చూపించేలా ఖాదియన్ ప్రజలకు అవకాశంను అందించుగాకా!.

ప్రస్తుతం, ఖాదియాన్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి ప్రత్యక్ష వారసులు ఎవరు నివసించడం లేదు. అక్కడ నివాసం ఉండుటకు తగు అన్ని రకాల పరిస్థితులను అల్లాహ్ తాలా ఏర్పాటు చేయుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతురాలి స్థాయిని పెంచుగాకా!. ఆమీన్.

మరొక ప్రత్యక్ష జనాజ ఉన్నది. (మృతదేహాన్ని తీసుకవచ్చారు కదా?) అది యు.కేకు చెందిన ముహమ్మద్ అర్షద్ అహ్మదీ సాహిబ్ గారి జనాజ. వీరు 71 ఏళ్ల వయసులోఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వీరు నైరోబీకి చెందిన యూసుఫ్ అహ్మదీ సాహిబ్ కుమారుడు, వారు నైరోబీలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేశారు. యూసూఫ్ గారి కుమారుడా? మనువడా?. మొత్తానికి యూసూఫ్ అహ్మద్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేశారు. (12వ పేజిలో చదవండి)


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

# జుమా ప్రసంగము

కొంతకాలం క్రితం, నేను బదర్ యుద్ధ సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధంలో ప్రదర్శించిన కొన్ని సంఘటనలను ప్రస్తావించాను. ఈ రోజు కూడ నేను బద్ర్ యుద్ధానికి సంబంధించిన మరికొన్ని వివరాలను మరియు సంఘటనలను అందజేస్తాను. అవి చరిత్రలో పొందుపర్చబడ్డాయి. కావుని వాటిని తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం.

చారిత్రాత్మక గ్రంథాలలో ఈ విధముగా పొందుపర్చడమైనది. వీరిలో ఇద్దరు ఖైదీలను వారి తీవ్ర యుద్ధ నేరాలకు పాల్పడినందునకు గాను ఆనాటి ఆచార వ్యవహారాలకు అనుగుణంగా ప్రయాణంలోనే మరణశిక్షను విదించడం జరిగింది. వారిలో ఒకరు నజర్ బిన్ హరిస్, మరొకరు ఉక్బా బిన్ అబీ ముయిత్. కాని మిగిలిన చరిత్రకారులు ఈ ఘటనను ఏకీభవించలేదు.

బద్ర్ యుద్ధంలో, గొప్ప గొప్ప నాయకులతో కలిపి మొత్తం 70 మంది అవిశ్వాసులు ముస్లింల చేతిలో చంపబడ్డారు. మరో 70 మందిని ముస్లింలు బందీలుగా పట్టుకున్నారు. బందీల సంఖ్యకు సంబంధించి కథనాలలో 49 మంది, 74 మంది ఉన్నట్లు కథనాలు కూడా ఉన్నాయి.

బదర్ యుద్ధం మదీనాకు వలస వచ్చిన మొదటి సంవత్సరంలో మరియు ప్రవక్తుత్వ ప్రకటన చేసిన పద్నాలుగో సంవత్సరంలో జరిగింది. దీనికి తొమ్మిదేళ్ల ముందు ప్రవక్తుత్వ ప్రకటన జరిగిన ఐదవ సంవత్సరం. ఈ ప్రకారంగా చూసినచో ఇది భవిష్యవాణి అవతరించిన సమయం ప్రవక్తుత్వపు 5వ సంవత్సరం కాగా, ఆ భవిష్యవాణి పూర్తి గావించబడినది ప్రవక్తుత్వపు 14వ సంవత్సరంలో లేదా వలస తర్వాత మొదటి సంవత్సరంలో నెరవేరింది.

ఇప్పుడు నేను యు.కే కు చెందిన ఫిరాస్ అలీ అబ్దుల్ వాహిద్ సాహిబ్ గారి పరోక్ష జనాజ నమాజ్‌ను నేను చదివిస్తాను. వారు ఇటీవలే 47 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అతను ఇరాక్‌కు చెందినవాడు మరియు 2012లో బైఅత్ చేసి జమాఅత్‌లో ప్రవేశించాడు. అతనికి భార్య, కూతురు ఉన్నారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 22 సెప్టెంబర్ 2023 ( 22 తబూక్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

కొంతకాలం క్రితం, నేను బదర్ యుద్ధ సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధంలో ప్రదర్శించిన కొన్ని సంఘటనలను ప్రస్తావించాను. ఈ రోజు కూడ నేను బద్ర్ యుద్ధానికి సంబంధించిన మరికొన్ని వివరాలను మరియు సంఘటనలను అందజేస్తాను. అవి చరిత్రలో పొందుపర్చబడ్డాయి. కావుని వాటిని తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం. గత జుమా ప్రసంగంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు రోజులు బదర్ యుద్ధభూమిలో ఉన్నారు అని పేర్కొనడం జరిగింది.

మూడవ రోజు హుజూర్ (స) తమ స్వారీ జంతువులకు జీనులను సిద్ధం చేయమని ప్రజలను ఆదేశించాడు. హుజూర్(స) హజ్రత్ అబ్దుల్లా బిన్ రవహహ్ రజిను మరియు హజ్రత్ జైద్ బిన్ హరిస్ రజిలను బదర్‌లో విజయం లభించిన శుభవార్తను తెలియజేయమని బదర్ మైదానం నుండే మదీనా వైపు పంపించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. ఈ విజయవంతమైన సైనిక బృందంతో పాటు ఖురైష్‌లకు చెందిన 70 మంది ఖైదీలు ఉన్నారు. (అల్ సిరాతుల్-హలబియా, వాల్యూం. 2, పేజీలు. 420, 425, 426, ) (ఘజ్వా అల్-బదర్ అల్-కుబ్రా, దార్ అల్-మ'రిఫా, బెహ్‌రూత్, ) (సహి అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీథ్ 3986).

చారిత్రాత్మక గ్రంథాలలో ఈ విధముగా పొందుపర్చడమైనది. వీరిలో ఇద్దరు ఖైదీలను వారి తీవ్ర యుద్ధ నేరాలకు పాల్పడినందునకు గాను ఆనాటి ఆచార వ్యవహారాలకు అనుగుణంగా ప్రయాణంలోనే మరణశిక్షను విదించడం జరిగింది. వారిలో ఒకరు నజర్ బిన్ హరిస్, మరొకరు ఉక్బా బిన్ అబీ ముయిత్. కాని మిగిలిన చరిత్రకారులు ఈ ఘటనను ఏకీభవించలేదు.

అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ రజి ఇలా తెలిపారు: బదర్ మైదానం నుండి తిరిగి వస్తున్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సఫ్రా ప్రాంతానికి చేరుకొని నజర్ బిన్ హారస్‌కు మరణ దంఢన విదించారు. కావున హజ్రత్ అలీ రజి అతనిని హతమార్చినారు. (అల్-సిరాతు న్నబవియ్యత్ లి ఇబ్న్ హిషామ్, పేజి 438, దార్ అల్-కుతుబల్ అల్-ఇల్మియా, బేహ్‌రూత్ 2001).

సీరతుల్ హల్బియాలో పొందుపర్చబడిన మరొక విషయమేమనగా, ఖైదు చేయబడిన నజర్ తన స్నేహితుడితో ఇలా అన్నాడు: "దేవుని ప్రమాణం! ముహమ్మద్ (స) నన్ను చంపబోతున్నాడు. ఎందుకంటే అతను మరణాన్ని ప్రతిబింబించే విధంగా నన్ను చూశాడు. అతని స్నేహితుడు ఇలా అన్నాడు: "దేవుని ప్రమాణం! ఇది కేవలం వారి గౌరవ ప్రభావం వలన అలా అనిపించి ఉండవచ్చును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆధ్యాత్మిక ప్రభావం నీపై పడడం వలన నీకు అలా కనిపించి ఉండవచ్చును. అప్పుడు నజర్ ముసయిబ్ బిన్ ఉమైర్‌తో ఇలా అన్నాడు. ఓ ముసయిబ్! మీరు ఈ వ్యక్తితో నా కంటే చాలా దగ్గరి సంబంధం కలిగి ఉన్నారు. కావున నన్ను కూడ సాధారణ ఖైదీలలో పరిగణించమని మీ సహచరుడితో మాట్లాడండి. దేవుని ప్రమాణం! వారు నన్ను తప్పకుండ చంపబోతున్నారు. అందుకు ముసయిబ్ ఇలా జవాబిచ్చాడు: "మీరు దేవుని గ్రంథం గురించి కూడ ఈ విధముగానే మాట్లాడుకునే వారు. అంతేగాకుండా మీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి కూడ ఇష్టవచ్చినట్లు మాట్లాడేవారు. అంతేగాకుండా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులకు కూడ హాని మరియు బాధను కలిగించేవారు." (సీరతుల్-హలబియా, వాల్యూం. 2, పేజీలు. 429-430, బాబ్ గజ్వతుల్ కుబ్రా, దార్ అల్-మఅరిఫా, బెహ్‌రూత్) అందుకే, గత విషయాలన్ని నీకు గుర్తుకు వస్తున్నాయి. ఒకవేళ నీవు చంపబడబోతున్నట్లయితే, అది ఈ నేరాల కారణంగానే అయి ఉండవచ్చును.

మరొక కథనంలో, నజర్ బిన్ హరిస్ సోదరి ఖుతైలా బిన్త్ హరిస్ తన సోదరుడి మరణంపై కొన్ని ద్విపదాలు చెప్పినట్లుగా పొందుపర్చబడింది. మరి కొంతమంది ప్రకారం ఆ ద్విపదాలు అతని కుమార్తె చెప్పినట్లుగా ఆ తరువాత ఆమె ఇస్లాంను స్వీకరించినట్లుగా పేర్కొనబడింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ద్విపదాల గురించి తెలియగా, హుజూర్ (స) చాలా ఏడ్చారు, ఫలితముగా హుజూర్ (స) గడ్డం కన్నీళ్లతో తడిసిపోయింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఈ ద్విపదాలు ఇంతకు ముందు (అంటే, నజర్ బిన్ హరిస్ హత్య) నాకు చేరి ఉంటే, నేను అతని పట్ల దయ చూపి అతనిని క్షమించి ఉండేవాడిని. (సీరతుల్-హలబియా, వాల్యూం. 2, పేజి. 430, ఘజ్వాతు బదర్ అల్-కుబ్రా, దార్ అల్-మ'రిఫా, బెహ్‌రూత్) (సీరతుల్-నబవియ్యా లి ఇబ్న్ హిష్షామ్, పేజీలు. 510-511, దార్ అల్- కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్‌రూత్)

అయితే, మరి కొంతమంది చరిత్రకారులు ఈ ద్విపదాలకు సంబంధించిన కథనాన్ని అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏడ్చిన కథనాన్ని తిరస్కరించారు. మరికొందరు ఘటనను ఖండించారు. ఏది ఏమైనప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఏది సరైనదో బాగా తెలుసు. ఒకటవేళ ఈ సంఘటన నిజంగా జరిగినచో అది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సున్నిత మనస్థత్వంనకు నిదర్శమని తెలుస్తుంది. హుజూర్ (స) మనస్సు చాలా సున్నితముగా ఉండేది. హుజూర్ (స) హృదయం దయతో నిండియుండేది. అదేవిధంగా, నజర్ బిన్ హరిస్‌ను గూర్చి అతడు హతమార్చబడలేదని, నేను ముందుగా తెల్పినట్లుగా హునైన్ యుద్ధంలో కూడ అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నాడని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి 100 ఒంటెలను బహుమతిగా ఇచ్చారని మరొక కథనములో గలదు. (షార్ అల్-జుర్కానీ అలా అల్-మవాహిబ్ అల్-లదున్యా, వాల్యూం. 1, పేజి. 482, దార్ అల్-కుత్బుబ్ అల్-ఇల్మియా)

బదర్ నుండి తిరుగు ప్రయాణంలో హత్య చేయబడిన రెండవ వ్యక్తి ఉక్బా బిన్ అబూ ముయిత్ అని చరిత్రలో నమోదు చేయబడినది. అతడు మదీనాకు వెళ్లే మార్గంలో ఇర్క్ అల్-జబ్యా ప్రాంతంలో చంపబడ్డాడు. హజ్రత్ అసిమ్ బిన్ సాబిత్

అన్సారీ రజి ఉక్బాను చంపినట్లు గలదు. మరొక కథనం ప్రకారం, హజ్రత్ అలీ రజి అతన్ని చంపినట్లు గలదు. (సీరతు-నబవియ్యా లి ఇబ్న్ హిషామ్, పేజీలు. 438-439, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్)

ఒక రచయిత ఇలా వ్రాశాడు: "నజర్ బిన్ హరిస్ మరియు ఉక్బా బిన్ అబూ ముయిత్‌లు ఇస్లాంకు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రేరేపించిన మరియు ముస్లింలపై దౌర్జన్యానికి పాల్పడిన వారికి నాయకులుగా వ్యవహరించేవారు. ఈ కారణంగా, వారు ఈ శిక్షను అనుభవించారు. (అల్-లు'లు అల్-మక్నూన్, సిరత్ ఎన్‌సైక్లోపీడియా, వాల్యూం. 5, పేజీలు. 490-491, మక్తబా దార్ అల్-ఇస్లాం)

ఏది ఏమైనప్పటికీ, సారాంశమేమనగా, హత్యచేయబడినట్లుగా పేర్కొనబడిన ఈ ఇద్దరిని గూర్చి ఖచ్చితముగా ఆ ఇరువురు ఖైదీలు మార్గమధ్యలోనే చంపబడ్డారు అని గాని చంపబడలేదు అని గాని చెప్పడానికి ఎలాంటి సరైన అధారాలు లేవు. ఎందుకనగా ఉక్బా బిన్ అబీ ముహీయిత్ యుద్ధ మైదానంలోనే చంపబడ్డాడు తెల్పడానికి స్పష్టంగా తెలిపే కొన్ని కథనాలు ఉన్నాయి. (అల్-సిరాతు-నబవియ్యా లి ఇబ్న్ హిషామ్, పేజి 477, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 2001)

అయితే, నజర్ బిన్ హరిత్ విషయానికి వస్తే, అతడుచంపబడినట్లుగా మరియు అతడు చంపబడలేనట్లుగా రెండు రకాల కథనాలు ఉన్నాయి. వాస్తవానికి, అతడు హునైన్ యుద్ధం వరకు సజీవంగా ఉన్నట్లు మరియు ఇస్లాంను అంగీకరించినట్లుగా కూడ కథనాలున్నాయి. అయితే కథనాలు కొంత బలహీనమైన కథనాలుగా పరిగణించబడతాయి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో బదర్‌కు చెందిన ఖైదీల హత్యోదంతంలో ఈ ఇద్దరు ఖైదీలను గూర్చి కూడ ప్రస్తావించారు. ఆ ప్రస్తావన ఇలా గలదు. "కొంతమంది చరిత్ర కారులు బందీలుగా పట్టుబడిన వారిలో ఉక్బా బిన్ ముయిత్‌ను నాయకుడిగా పేర్కొన్నారు. అంతేగాకా తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాల మేరకు హత్యచేయబడ్డాడు అని కూడ పేర్కొన్నారు. కాని ఇది వాస్తవం కాదు. హదీస్‌లలో మరియు చారిత్రక గ్రంథాలలో స్పష్టముగా పేర్కొనబడిన కథనమేమనగా, ఉక్బా బిన్ ముయిత్ యుద్ధ మైదానంలోనే మరణించాడు. " ఇది యుద్ధ సమయంలో జరిగింది. అంతేగాని అతడు బందీగా ఉన్నప్పుడు కాదు) " పైగా అతడు శవాలను ఒక గొయ్యిలో పాతిపెట్టిన మక్కా అధిపతులలో ఒకడు. కాని నజర్ బిన్ హారిస్ మాత్రం బంధీగా పట్టుబడిన తరువాత హత్యచేయబడ్డాడు అని అనేక కథనాలు తెల్పుచున్నాయి. అతని హత్యకు గల కారణమేమనగా, మక్కాలో ఖురైషుల చేతిలో అమరులైన అమాయక ముస్లింల మరణాలకు ప్రధాన కారకులైన వారిలో ఇతడు ఒక్కడు. మరొక విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమీప బంధువు మరియు ప్రారంభకాలంలో ఇస్లాంను స్వీకరించిన హారిస్ బిన్ అబీ హాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ఎంతో క్రూరముగా హతమార్చిన వారిలో నజర్ బిన్ హారిస్ కూడ ఒకడు. మరొక ఖచ్చితమైన విషయమేమనగా నజర్ బిన్ హారిస్ కాకుండా మరే ఖైది కూడ హత్య చేయబడలేదు. అంతేగాకా కేవలం శత్రుత్వం వలన లేదా యుద్ధంలో ప్రతిపక్షంలో పోరాడినందుకే ఖైదీలను హతమార్చాలనే ఆచారం ఇస్లాం మతంలో ఎక్కడ లేదు. ఈ అంశంను గూర్చి తరువాత కాలంలో పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక ప్రత్యేక ఆదేశం అవతరించింది. మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా చాలా కథనాలలో నజర్ బిన్ హారిస్ హత్య చేయబడినట్లుగా ఉన్నది. కాని కొన్ని సంఘటనలను, ఆధారాలను చూసినచో అతడు హత్య చేయబడలేదని, బదర్ యుద్ధం తరువాత కూడ చాలా కాలం వరకు జీవించే యున్నాడని, చివరికి ఇస్లాంను స్వీకరించి హునైన్ యుద్ధ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిహితులలో చేరినాడు అని నిరూపించబడుతుంది. కాని ముందు ప్రస్తావించబడిన కథనాల ముందు ఈ ఆధారాలు, సంఘటనలు బలహీనమైనవిగా పేర్కొనడం జరుగుతుంది. అల్లాహ్‌కే వాస్తవం తెలియును.

ఏది ఏమైనప్పటికి ఖైదీలలో ఉరితీయబడిన వ్యక్తి ఎవరైనా ఉన్నట్లయితే, అతడు కేవలం నజర్ బిన్ హారిస్ మాత్రమే. అది కూడ అతనిపై ఉన్నా హత్యానేరం కారణంగా అతనిని ఉరితీయడం జరిగింది. ఈ విషయానికి చెందిన మరొక కథనమేమనగా, అతని మరణం తర్వాత, అతని సోదరి క్షమాపణలు కోరుతూ బాధతో పాడిన ద్విపదాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విన్నప్పుడు, 'ఈ ద్విపదాలు నాకు ముందే చేరి ఉంటే, నేను నజర్ ను క్షమించి ఉండేవాడిని' అని చెప్పినట్లు కూడా వివరించబడింది. మొత్తానికి నజర్ కాకుండా మరే ఇతర ఖైదీ ఉరి తీయబడలేదు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం , హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు పుట 366-367)

ఇది హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ గారు చారిత్రాత్మక పుస్తకాల నుండి సేకరించిన సారాంశం.

బద్ర్ యుద్ధంలో, గొప్ప గొప్ప నాయకులతో కలిపి మొత్తం 70 మంది అవిశ్వాసులు ముస్లింల చేతిలో చంపబడ్డారు. మరో 70 మందిని ముస్లింలు బందీలుగా పట్టుకున్నారు. బందీల సంఖ్యకు సంబంధించి కథనాలలో 49 మంది, 74 మంది ఉన్నట్లు కథనాలు కూడా ఉన్నాయి. అంత్యంత నమ్మశ్యమైన కథనాల ప్రకారం బందీలుగా ఉన్న అవిశ్వాసుల సరైన సంఖ్య 70 మంది మాత్రమే. (దాయిరే మఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం , వాల్యూం. 6 , పేజి 245, దారుల్-మారిఫ్, లాహోర్)

చారిత్రాత్మక గ్రంథాలలో కూడ 70 మంది అనియే పేర్కొవడం జరిగింది. సహి బుఖారిలో ఒక కథనము ఇలా గలదు. బదర్ రోజున, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సహచరులు 140 మంది అవిశ్వాసులను నష్టపరిచారు. అనగా 70 మంది బందీలుగా ఉన్నారు మరియు 70 మంది చంపబడ్డారు. (సహీబుఖారీ, కితాబ్ అల్-మాఘజీ, హదీస్ 3986)

బదర్ యుద్ధం తరువాత ఇస్లాం స్వీకరించిన బహుదైవారాధకుల బందీలను గురించి, ఇలా వ్రాయబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచనలకు అనుగుణంగా సహచరులు బదర్ ఖైదీలతో చాలా మంచిగా వ్యవహరించే వారు. ఆ బందీలలో కొంతమంది అదృష్టవంతులు ఉన్నారు. వారు ఇస్లామిక్ బోధనలు మరియు సహచరుల ఉన్నతమైన నైతికతలకు ముగ్ధులై ముస్లింలుగా మారారు. వారిలో కొందరి పేర్లు ఇలా గలవు. అబ్బాస్ బిన్ అబ్ద్ అల్-ముత్తాలిబ్, అకిల్ బిన్ అబూ తాలిబ్, నౌఫల్ బిన్ హరిస్, అబూల్-ఆస్ బిన్ రబీ', అబూ అజీజ్ వారి పేరు జురారా బిన్ ఉమైర్ అబ్దారీ, సా' ఇబ్ బిన్ అబీ హుబైష్, ఖలీద్ బిన్ హిషామ్ మఖ్జుమీ, అబ్దుల్లా బిన్ అబూ సాయిబ్, ముత్తాలిబ్ బిన్ హంతాబ్, అబు వదా సహ్మీ, అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ ఖలాఫ్ జుమాహి, వహాబ్ బిన్ ఉమైర్ జుమాహి, సుహైల్ బిన్ అమర్ అమీరి, అబ్దుల్లాహ్ బిన్ జమ్అ విశ్వాసుల తల్లి అయిన హజ్రత్ సౌదా బింట్ జమ్‌హ్ సోదరుడు. కైస్ బిన్ సాయిబ్ మరియు ఉమయ్య బిన్ ఖలాఫ్ యొక్క బానిస అయిన నిస్తాస్ , సాయిబ్ బిన్ ఉబైద్ వీరంతా బదర్ యుద్ధం రోజున విమోచన క్రయధనం చెల్లించి ఇస్లాం స్వీకరించారు. (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ ఫి సిరాత్ ఖైర్ అల్-'ఇబాద్, సంపుటి. 4, పేజీలు. 78-79, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ 1993)

బద్ర్ యుద్ధానికి మరియు బైజాంటైన్ (రోమన్) సామ్రాజ్య విజయానికి మధ్య సంబంధం ఉంది.

బైజాంటైన్ (రోమన్) సామ్రాజ్య విజయాన్ని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేశారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఆ సామ్రాజ్యానికి మరియు బదర్ యుద్ధానికి ఒక సంబంధం ఉన్నది. కావున ఇక్కడ దానిని ప్రస్తావించడం సముచితం. అర్రోమ్ అనే అధ్యాయం ప్రవక్తత్వపు యొక్క 5వ సంవత్సరంలో అవతరించింది. ఇందులో బైజాంటైన్ సామ్రాజ్యం యొక్క విజయానికి సంబంధించిన భవిష్యవాణి గలదు. (దలాఇల్ అల్-నుబువహ్ లి అల్-బైహికి, సంపుటి. 7, పేజి 143, బాబ్ జికర్ అల్-సుర్ అల్లాతి నజలత్ బి మక్కా..., దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బేహ్రూత్ 1988) (అల్లామా షిబ్లీ నుమాని, సిరత్ అల్ -న్నబి, సంపుటి 2, పుటలు 315, ఇదారతుల్ ఇస్లామియాత్ సెప్టెంబర్ 2002)

దీని వివరాలను నేను తరువాత ప్రస్తావిస్తాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సూరా అర్రోమ్ యొక్క మొదటి సూక్తులను అవతరించినప్పుడు హజ్రత్ అబూ బకర్ సిద్దిఖ్ రజి మక్కా శివార్లలో ఈ సూక్తులను పఠిస్తు ఇలా ప్రకటించారు:

**అలిఫ్ లామ్ మీమ్ ఘులిబతి ర్రూము ఫి అద్‌నల్ అర్‌జి వ హుం మ్మిమ్ బఅది ఘలబిహిం సయఘ్‌లిబూన ఫి బిజ్‌ఇ సినీన** (అర్రోమ్: 2-5) అనగా "రోమన్లు సమీపంలోని భూమిలో ఓడిపోయారు, మరియు వారు, వారి ఓటమి తర్వాత, మూడు నుండి తొమ్మిది సంవత్సరాల మధ్య విజయం సాధిస్తారు."

ఈ సూక్తులు మక్కాలో అవతరింపబడ్డాయి. మక్కా బహుదైవారాధకులు పర్షియన్లు రోమన్లను జయించాలని కోరుకునేవారు. ఎందుకంటే వారు కూడ తమ లాంటి విగ్రహారాధకులే. పర్షియన్లు లేదా ఇరానియన్లు విగ్రహారాధకులు, అగ్నిని పూజించేవారు. మక్కా ప్రజలు కూడా విగ్రహారాధకులు. అందుకే పర్షియన్లు విజయం సాధించాలని వారు కోరుకునేవారు. కాని ముస్లింలు మాత్రం రోమన్లు పర్షియన్లపై విజయాన్ని సాధించాలని కోరుకునేవారు. ఎందుకంటే రోమన్‌లు దైవ గ్రంథమును అనుసరించువారు.

వారు ఈ విషయాన్ని హజ్రత్ అబూ బకర్ రజితో ప్రస్తావించారు. హజ్రత్ అబుబకర్ రజి ఆ విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్నవించుకోగా హుజూర్ (స) "వారు ఖచ్చితంగా విజయం సాధిస్తారు" అని తెలిపారు. అంటే రోమన్లు. హజ్రత్ అబూబకర్ రజి ఈ విషయాన్ని విగ్రహారాధకులకు చెప్పగా, దానికి వారు ఇలా అన్నారు, "మా మధ్య మరియు మీ మధ్య ఒక సమయాన్ని నిర్ణయించండి (అంటే, పందెం వేయండి). ఒకవేళ మేము గెలుపొందితే ఇది జరుగుతుంది, అది జరుగుతుంది. ఒకవేళ మీరు విజయం సాధిస్తే, ఇది మరియు అది మీకు అనుకూలంగా జరుగుతుంది. వారు ఐదు సంవత్సరాల కాలాన్ని నిర్ణయించారు. మరొక కథనం ప్రకారం ఇది ఆరు సంవత్సరాల కాలాన్ని నిర్ణయించారు. షరహ్ , సుననుత్తిర్మిజి తొహఫతుల్ హౌజిలో " రోమన్లు పర్షియన్లను ఓడించిన రోజున ముస్లింలు సంతోషించారు" అని వ్రాయబడింది. బదర్ యుద్ధం జరిగిన రోజున ఈ విజయాన్ని గురించి తెలుసుకున్నారు. జిబ్రాయీల్ అలైహిస్సలాం ఈ విజయవార్తతో పాటు విగ్రహారాధకులకు వ్యతిరేకంగా మద్దతునిచ్చే శుభవార్తను కూడ తీసుకవచ్చాడు. (తొహ్ఫతుల్-హౌజీ, షర్హ్ సునన్-తిర్మిజీ, సంపుటి 2, పేజి 2169, మక్తబా బైతుల్-అఫ్కర్ అల్-దౌలియా) (సునన్ త్రిర్మిజీ, అబ్వాబ్ తఫ్సీర్ అల్-ఖురాన్, బాబ్ వా మిన్ సూరహ్ అర్రోమ్, హదీయత్ 3194)

ఈ సంఘటనకు బదర్ యుద్ధానికి మధ్య ఈ సంబంధం గలదు. బదర్ యుద్ధంలో విజయం సాధించిన రోజునే, రోమన్ల విజయానికి సంబంధించిన శుభవార్త వారికి అందించబడింది.

సహీహ్-బుఖారీలో ఒక కథనం ఇలా ఉంది. దాని వ్యాఖ్యానంలో అల్లామా బద్రుద్దీన్ ఐని రోమన్ల విజయంను గురించిన భవిష్యవాణిని ప్రవచింతూ ఇలా వ్రాసాడు. "రోమన్లు పర్షియన్లతో పోరాడినప్పుడు, రోమన్‌లు పర్షియన్లను ఓడించాలని ముస్లింలు కోరుకున్నారు. ఎందుకనగా వారు దైవ గ్రంథీకులు. ముస్లింలు రోమన్ల పట్ల సానుభూతిని చూపడానికి గల కారణం రోమన్లు దైవగ్రంథమును పొందినవారు. అయితే ఖురైషల

అవిశ్వాసులు పర్షియన్లు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎందుకంటే వారు మాంత్రికులు లేదా అగ్నిని ఆరాధిస్తారు. మరియు మక్కా అవిశ్వాసులు కూడా విగ్రహారాధన చేసేవారు. ఈ కారణంగా ఈ విషయంలో హజ్రత్ అబూబకర్ రజి మరియు అబుల్ జహల్‌ల మధ్య పందెం వేయబడినప్పుడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పేర్కొన్నారు. అక్కడ బిజ్‌ఉ అనే పదం ఉపయోగించబడింది. కావున ఈ పదం ఇది తొమ్మిది లేదా ఏడును సూచిస్తుంది. కాబట్టి వ్యవధిని పెంచండి." అందుకు వారు వ్యవధిని పెంచుకున్నారు. చివరికి, రోమన్లు విజయం సాధించారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా చెప్పాడు: **అలీఫ్ లామ్ మీమ్ ఘులిబతి ర్రూము ఫి అద్‌నల్ అర్‌జి వ హుం మ్మిమ్ బఅది ఘలబిహిం సయఘ్‌లిబూన ఫి బిజ్‌ఇ సినీన లిల్లాహిల్ అమ్‌రు మిన్ ఖబ్‌లు వ మ్మిమ్ బఅదు వ యౌమిజిన్ య్యఫ్‌రహుల్ మూమినూన బినస్‌రిల్లాహి (అర్రోమ్ 2-6)** అనువాదం, "అలిఫ్ లామ్ మిమ్ (నేను అల్లాహ్ ను) సమీపంలోని భూమిలో రోమన్లు ఓడిపోయారు మరియు వారు ఓటమి తర్వాత విజయం సాధిస్తారు. మూడు నుండి తొమ్మిది సంవత్సరాల మధ్య. దానికి ముందు మరియు తరువాత అల్లాహ్ యొక్క ఆజ్ఞయే కొనసాగుతుంది. ఆ రోజున విశ్వాసులు అల్లాహ్ సహాయంతో లభించిన విజయం వలన సంతోషిస్తారు." ఆ కాలంలో పందెములు పెట్టడం అనుమతించబడిందని షాబీ పేర్కొన్నాడు. (ఉమ్దాతుల్-ఖారీ, షరహ్ సాహిహ్ బుఖారీ, సంపుటి 7, పేజి. 29, దార్ అల్-ఫికర్ బేహ్‌రూత్)

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని సంఘటనలను గూర్చి చేసిన భవిష్యవాణులలో ఒక శక్తి వంతమైన మరియు స్పష్టమైన భవిష్యవాణి రోమన్ సామ్రాజ్య విజయంను గూర్చి గలదు.

రోమన్ మరియు పెర్షియన్ అనే రెండు సామ్రాజ్యాలు అరేబియా సరిహద్దులకు ఇరువైపులుగా ఉండేవి. ఆ యుగంలో ఈరాన్‌కు రాజుగా ఖుసరూ ఉండగా, రోమన్ చక్రవర్తిగా హర్‌ఖిల్ కొనసాగుచున్నాడు. . ఈ రెండు సామ్రాజ్యాలు చాలా కాలం పాటు యుద్ధాలు చేసుకుంటూనే ఉన్నాయి. ప్రవక్తత్వం యొక్క 5వ సంవత్సరంలో,అనగా 614లో రెండు సామ్రాజ్యాల మధ్య విపరీతమైన రక్తపాత యుద్ధం జరిగింది. రెండు దేశాలు ఇస్లాంను అంగీకరించనప్పటికీ, రోమన్లు ప్రవక్త ఏస్‌క్రీస్తును విశ్వసించేవారు. తత్ఫలితంగా దైవగ్రంథాలను అనుసరించు ప్రజలలో ఉన్నారు, అయితే పర్షియన్లు మక్కా ప్రజలు బహుదైవారాధకుల అభిప్రాయాలను కలిగి ఉన్నారు. ఈ కారణంగా ముస్లింలు రోమన్ క్రైస్తవుల పట్ల సానుభూతితో ఉండగా, మక్కా బహుదేవతారాధనులు పర్షియన్ల పక్షం వహించారు. ఈ కారణంగా, ముస్లింలు మరియు ఖురైష్‌ల అవిశ్వాసులు ఇద్దరూ యుద్ధ ఫలితం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రెండు దేశాల సరిహద్దులు టైగ్రిస్ (దజ్‌లా) మరియు యూఫ్రేట్స్ (ఫరాత్) నదుల ఒడ్డున కలిశాయి. తూర్పు వైపున, రోమన్ సామ్రాజ్యం ఆసియా మైనర్, ఇరాక్, సిరియా, పాలస్తీనా మరియు ఈజిప్ట్ అంతటా విస్తరించింది. పర్షియన్లు రెండు వైపుల నుండి దాడి చేశారు. ఒక వైపు, వారు టైగ్రిస్ మరియు యూఫ్రేట్స్ నదుల నుండి ముందుకు సాగి సిరియాకు చేరుకున్నారు. మరోవైపు ఆసియా మైనర్ దిశ నుండి, వారు అజర్‌బైజాన్ నుండి ఆర్మేనియా మీదుగా ఆధునిక అనటోలియా వరకు ప్రవేశించారు. ఈ రెండు సరిహద్దుల నుండి, పర్షియన్లు సముద్రంలోకి బలవంతంగా రోమన్లను వెనక్కి నెట్టడం కొనసాగించారు. సిరియన్ ముందు నుండి రోమన్ల పవిత్ర భూమిలో నుండి ఒకదాని తరువాత మరొకటిగా నగరాలను లాక్కున్నారు. క్రీ.శ. 614లో, పర్షియన్లు పాలస్తీనా మరియు పవిత్ర నగరమైన జెరూసలేంను స్వాధీనం చేసుకున్నారు. చర్చిలు కూల్చివేయబడ్డాయి, మతపరమైన స్మారక చిహ్నాలు అపవిత్రం చేయబడ్డాయి మరియు రోమన్ చక్రవర్తి ప్యాలెస్ చనిపోయినవారి 30,000 వేల మంది తలలతో అలంకరించబడింది (ప్రజలు చంపబడ్డారు మరియు వారి తలలను నరికి ప్యాలెస్‌లో ఉంచారు). పర్షియన్ల విజయాల పరంపర 616 వరకు కొనసాగింది, వారు నైలు లోయ మొత్తాన్ని లేదా మరో మాటలో చెప్పాలంటే, ఈజిప్ట్ రాజ్యాన్ని జయించి, చివరకు అలెగ్జాండ్రియా తీరానికి చేరుకున్నారు. మరోవైపు నుండి, పర్షియన్లు బోస్ఫరస్ జలసంధి ఒడ్డున ఉన్న కాన్స్టాంటినోపుల్ గోడలకు చేరుకునే వరకు మధ్య ఆసియా అంతటా విధ్వంసం సృష్టించారు. పర్షియా యొక్క విజయవంతమైన సైన్యాలు రోమన్ చక్రవర్తి ప్రధాన కార్యాలయం ముందు తమ శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ఇప్పుడు, రోమన్లకు బదులుగా, పర్షియన్లు ఇరాక్, సిరియా, పాలస్తీనా, ఈజిప్ట్ మరియు మధ్య ఆసియా యొక్క విస్తారమైన భూభాగాలను ఆక్రమించారు. అన్ని చోట్ల అగ్ని దేవాలయాలు నిర్మించబడ్డాయి మరియు యేసు స్థానంలో, ప్రజలు అగ్నిని మరియు సూర్యుడిని పూజించవలసి వచ్చింది. రోమన్ సామ్రాజ్యం యొక్క నాశనాన్ని చూసిన తరువాత, విస్తారమైన రాజ్యంలో తిరుగుబాటు కార్యక్రమాలు తలెత్తాయి. ఆఫ్రికాలో కూడా తిరుగుబాట్లు జరిగాయి. కాన్స్టాంటినోపుల్ చుట్టూ ఉన్న అనేక యూరోపియన్ దేశాలు కూడా హత్యలు మరియు గందరగోళంలో మునిగిపోయాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే రోమన్ సామ్రాజ్యం విచ్ఛిన్నమైంది.

యుద్ధం ఫలితం ప్రతికూలంగా వెలువడిన కారణంగా ఖచ్చితముగా ముసల్మానులు బాధపడ్డారు, అవిశ్వాసులు సంతోషించారు. అంతేగాకా వారు ముసల్మానులను సూటిపోటి మాటలతో బాధపెట్టేవారు. " ఏ విధముగానైతే మా సోదరులు గెలిచినారో, ఒకవేళ మీకు మాకు యుద్ధం జరిగినచో మేము కూడ మీపై విజయం సాధిస్తాము" అని వారు ముస్లింలను అవహేళన చేశారు. యుద్ధ ఫలితం సూచించినట్లుగా, తాము ముస్లింలపై విజయం సాధిస్తామని అవిశ్వాసులు చెప్పారు. మనము గమనించి చూసినచో, ఆ సమయంలో రోమన్లు చాలా దయనీయ స్థితిలో ఉన్నారు. వారు తూర్పున తమ భూభాగాల్లోని ప్రతి అంగుళాన్ని కోల్పోయారు. వారి ఖజానా ఖాళీ అయ్యింది. వారి సైన్యాలు చెల్లాచెదురై పోయాయి. వారి రాజ్యంలో తిరుగుబాటు ప్రారంభమైనది. రోమన్ చక్రవర్తిగా ఉన్నటు వంటి హమాతన్ పూర్తి విలాసాలాలలో మునిగిపోయాడు. పూర్తిగా నిర్లక్ష్యంగా, అలసత్వంగా మరియు భ్రాంతితో ఉన్నాడు. ఒకప్పుడు గొప్ప పాలకుడిగా ఉన్న అతను అసమర్థుడిగా మారాడు. విజయం సాధించిన పెర్షియన్ కమాండర్ కాన్స్టాంటినోపుల్ ద్వారాల వరకు వచ్చి రోమన్లు పన్నులు చెల్లించాలని ఈ క్రింది షరతులను అందించాడు. రోమన్లు 1,000 టాలెంట్ల బంగారం, 1,000 టాలెంట్ల వెండి (ఒక టాలెంట్ అనేది ఈనాటి 23 కిలోగ్రాములకు సమానమైన పురాతన గ్రీకు కొలమానం), 1,000 పట్టురోల్స్, 1,000 గుర్రాలు మరియు 1,000 కన్యలను పర్షియన్లకు అప్పగించవలసి ఉంది.

రోమన్లు చాలా విచారకరమైన స్థితిలో ఉన్నారు, వారు ఈ అవమానకరమైన డిమాండ్లను అంగీకరించారు. అందుకు ఒక రోమన్ దూత ఒప్పందాలు చేసుకోవడానికి పర్షియన్ చక్రవర్తి ఆస్థానంకు వెళ్ళగా, అహంకారి అయినా ఖుసూర్ ఇలా అన్నాడు. " మీరు ఈ షరతులకు అంగీకరించారు. కాని నాకు ఇవి అవసరం లేదు. నీవు తీసుకొని వచ్చినవి ఏవి నాకు అవసరం లేదు. నిజానికి హర్‌ఖిల్‌నే గొలుసులతో బంధించి నా సింహాసనం వద్దకు తీసుకరండి. ఎప్పటి వరకైతే రోమన్ చక్రవర్తి శిలువ వేయబడిన తన దేవుడిని విడిచిపెట్టి, సూర్యుని ముందు ఆరాధించే వరకు ఎలాంటి ఒప్పందాలు జరుగవు, నేను ఈ విషయంలో ఏ విధముగా రాజీపడను, అతను ఖచ్చితముగా క్రైస్తవ మతం నుండి తప్పుకోవాలి అని తెలిపాడు. రచయిత ఇలా పేర్కొన్నాడు. ఇలాంటి సంఘర్షణకు దూరంగా, ఎండిపోయిన మరియు నిర్జనమైన భూమిలో ఒంటరి పర్వతంపై శాంతి యువరాజు కనిపించాడు. అతను ప్రపంచంలోని సంఘటనలకు పూర్తి విరుద్ధముగా భవిష్యవాణిని చేశారు. ఆ భవిష్యవాణి ఇప్పుడు నేను పఠించబోయే పవిత్ర ఖురాన్‌లోని సూక్తులలో ప్రస్తావించబడింది. ఈ భవిష్యవాణి యొక్క నిజమైన గొప్పతనాన్ని నిరూపించడానికి నేను ఈ వివరాలను వివరించాను.

నేను ఇంతకు ముందు కూడా చెప్పినట్లుగా, ఆ భవిష్యవాణితో కూడిన సూక్తిని ఇంతకు ముందే పఠించాను. మరల పఠిస్తాను. **అలీఫ్ లామ్ మీమ్ ఘులిబతి ర్రూము ఫి అద్‌నల్ అర్‌జి వ హుం మ్మిమ్ బఅది ఘలబిహిం సయఘ్‌లిబూన ఫి బిజ్‌ఇ సినీన లిల్లాహిల్ అమ్‌రు మిన్ ఖబ్‌లు వ మ్మిమ్ బఅదు వ యౌమిజిన్ య్యఫ్‌రహుల్ మూమినూన బినస్‌రిల్లాహి యన్‌సురు మన్ య్యషాఉ వ హువల్ అజీజు ర్రహీమ్ వ అదల్లాహి లా యుఖ్‌లిఫుల్లాహు వఅదహు (అర్రోమ్ 2-7)** అనువాదం, "నేను అల్లాహ్‌ను, సర్వజ్ఞుడిని. రోమన్లు ఓడిపోయారు. సమీపంలోని భూమిలో, మరియు వారు, వారి ఓటమి తరువాత, విజయం సాధిస్తారు. మూడు నుండి తొమ్మిది సంవత్సరాలలో – ముందు మరియు తరువాత అల్లాహ్ ఆదేశమే కొనసాగుతుంది. ఆ రోజున విశ్వాసులు అల్లాహ్ సహాయం వలన సంతోషిస్తారు. అతడు కోరుకున్న వారికి సహాయం చేస్తాడు. అతడే సర్వశక్తిమంతుడు, దయగలవాడు. అల్లాహ్ ఈ వాగ్దానం చేశాడు. అల్లాహ్ తన వాగ్దానాన్ని ఉల్లంఘించడు."

సంఘటనల ప్రకారం చూసినచో ఈ భవిష్యవాణి చాలా తిరస్కరించబడినదిగా, ఏ మాత్రం నమ్మశక్యం కానిదిగా అనగా చాలా సుదూర కాలంలో బహుశా జరుగుతుండ వచ్చునని రచయిత పేర్కొన్నాడు. ఈ భవిష్యవాణి పూర్తి గావించబడినచో అవిశ్వాసులు తమ అనేక ఒంటెలను పోగొట్టుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కావున ముస్లింలు మరియు అవిశ్వాసులు జరుగబోయే సంఘటనల పరిణామాన్ని చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతిమంగా, కొన్ని సంవత్సరాలలో, ప్రపంచం ఊహించని మార్పును చూసింది. రోమన్ సామ్రాజ్య పతనం అనే చారిత్రాత్మక గ్రంథ ప్రముఖ రచయిత మరియు చరిత్రకారుడైన ఎడ్వర్డ్ గిబ్బన్ హర్‌ఖిల్ స్థితిగతులను గూర్చి పేర్కొంటూ ఇలా వ్రాసాడు. "సుదీర్ఘ పాలన అందించిన రోమన్ చక్రవర్తి ప్రారంభంలో మరియు చివరి సంవత్సరాల్లో, బద్ధకంగా, విలాసాలు మరియు మూఢనమ్మకాలకు బానిసగా, ప్రజా విపత్తుల పట్ల అజాగ్రత్త వహించిన నపుంసక ప్రేక్షకుడిగా కనిపిస్తాడు. కానీ ఉదయం మరియు సాయంత్రం విస్తరించే దట్టమైన పొగమంచులు కూడ మిట్టమధ్యాహ్నపు సూర్యుని ప్రకాశంతో తొలిగించబడినట్లుగా 621 వ సం॥లో రాజభవనం యొక్క ఆర్కాడియస్ శిబిరంలో, మరియు యుద్ధమైదానంలో సింహంగా మారిపోయాడు. అనగా ఈ రోమన్ సామ్రాజ్యపు చక్రవర్తియే 6 సాహసోపేతమైన యుద్ధాల ద్వారా ఎంతో అద్భుతమైన విధానంలో తిరిగి పూర్వవైభవాన్ని తీసుకవచ్చాడు.

అతను ఇచ్చిన ఆర్కాడియస్ ఉదాహరణను చూసినచో , ఈ ఆర్కాడియస్ ఒక శక్తివంతమైన బైజాంటైన్ (రోమన్) చక్రవర్తి, ఇతడు క్రీ॥ పూ॥ 408వ సంవత్సరం నుండి కీ॥ పూ॥ 378 వ సంవత్సరం వరకు పాలించాడు. చాలా బలశాలి కూడ. అదేవిధంగా, సీజర్ కూడా ఒక వీరసైన్యాధిపతిగా కొనసాగినవాడు.

మొత్తానికి ఎప్పుడైతే హెరాక్లియస్ తన మిగిలిన సైన్యాన్ని తీసుకొని కాన్స్టాంటినోపుల్ నుండి బయలుదేరినప్పుడు, శక్తివంతమైన బైజాంటైన్ చక్రవర్తి యొక్క చివరి సైన్యపు దాడి ప్రభావంను కూడ ప్రపంచం చూస్తోందని ప్రజలు హేళనగా మాట్లాడుకోసాగారు. కానీ అక్షరజ్ఞానం లేని అరేబియా ప్రవక్త భవిష్యవాణి ఒక్కొక్క పదం నెరవేరింది. సరిగ్గా బదర్‌లో ఖురైష్‌లను ముస్లింలు ఓడించిన సమయంలో, బైజాంటైన్‌లు పర్షియన్లపై విజయం సాధించారు. తూర్పు ఆక్రమిత ప్రాంతాల నుండి, వారు ఒక్కొక్క నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అదే విధముగా ఇరానియన్లను బోస్ఫరస్ మరియు నైలు నదుల ఒడ్డు నుండి దజ్‌లా (యూఫ్రేట్స్ ) మరియు ఫరాత్ (టైగ్రిస్) నదుల ఒడ్డు వరకు నెట్టారు.

ఈ అసాధారణ భవిష్యవాణి యొక్క సత్యం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఖురైష్‌లకు చెందిన చాలా మంది ప్రజలు అ భవిష్యవాణి పూర్తి గావడంను చూసి ముస్లింలుగా మారారు. అన్యులు కూడ ఈ భవిష్యవాణిని విశ్వసించసాగారు. ఈ అద్భుతమైన భవిష్యవాణి యొక్క నిజాయితికి కలవరపడిన ఎడ్వర్డ్ గిబ్బన్ ఆ ఘటన

జరిగిన 1,200 సంవత్సరాల తర్వాత ఇలా తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. దాని అనువాదం ఇలా గలదు. " ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) రెండు బలమైన తూర్పు సామ్రాజ్యాల సరిహద్దులో కూర్చొని, వారిద్దరినీ ఎలా నాశనం చేయాలో లోతుగా ఆలోచించాడు మరియు సులభంగా తన ప్రణాళికను ఎలా అమలు చేయాలనే దానిపై పనిచేశాడు. మరియు ఇరానియన్లు కొన్ని నిర్ణయాత్మక విజయాలను పొందుతున్నప్పుడు, అతను ధైర్యంగా ఈ భవిష్యవాణిని చెప్పాడు, అనగా కొన్ని సంవత్సరాలలో బైజాంటైన్లు (రోమన్లు) మరల విజయం సాధిస్తారు. విజయపు పతాకంను వారు ఎగరవేస్తారు. ఈ భవిష్యవాణి చేయబడినప్పుడు ఆ భవిష్యవాణి అంత త్వరగా పూర్తి గావించబడుతుందని ఎవరు నమ్మలేదు. ఎందుకనగా హర్‌కిల్ పరిపాలించిన 12 సంవత్సరాలే ఇక రోమన్ సామ్రాజ్యం విచ్చిన్నమై పోతుందని ప్రకటించసాగాయి. "

రోమన్ చరిత్ర రచయితలు హెరాక్లియస్ స్వభావంలో వచ్చిన ఈ ఆశ్చర్యకరమైన మరియు విప్లవాత్మక మార్పును గూర్చి చిత్ర విచిత్రమైన కథనాలనఋ పేర్కొన్నారు. కాని వారికి ఏమి తెలుసు. ఈ విషయాన్ని అల్లమా షిబ్లీ నుమానీ తన పుస్తకం సిరతు-నబి (స)లో వ్రాసారు. ఈ క్రూరమైన యుద్ధానికి దూరంగా, మరియు రోమన్‌లకు సహాయం చేయడానికి ఒక ప్రవక్త హస్తం చేయి చాచి కూర్చున్న విషయం వారికి ఏమి తెలుసు. ఆ ఆధ్యాత్మిక ప్రభావమే ఈ అద్భుతమైన పరివర్తన మరియు మార్పుకు గొప్ప కారకంగా నిలిచిందని వారిలో చాలా తక్కువ మంది తెలుసు. బైజాంటైన్(రోమన్)లకు మరియు పర్షియన్ (ఈరానీయులకు) యుద్ధం ప్రారంభమైనప్పుడు, మక్కా విగ్రహారాధకులు పర్షియన్లకు మద్దతు ఇచ్చారని ముస్తద్రక్ మరియు జామీఅ-తిర్మిజిలో వ్రాయబడింది, ఎందుకంటే వారు కూడా విగ్రహారాధన చేసేవారు. ముస్లింలు బైజాంటైన్‌ల పక్షం వహించారు ఎందుకంటే వారు పుస్తక ప్రజలు. ఆ సమయంలో, పర్షియన్లు బైజాంటైన్‌లను అణిచివేసారు. అప్పుడు సూరా అర్రోమ్‌లో ఈ భవిష్యవాణి వెల్లడైంది. హజ్రత్ అబూ బక్రా ఈ ప్రవచనాన్ని విగ్రహారాధకులందరికీ విపరీతంగా వివరించాడు, విగ్రహారాధకులు కాలపరిమితిని నిర్ణయించమని చెప్పారు. హజ్రత్ అబూ బకర్ రజి బిగ్గరగా ఈ సూక్తులను పఠిస్తూ అన్యారాధులకు ఈ భవిష్యవాణిని వినిపించారు. అందుకు అన్యారాధులు ఈ భవిష్యవాణి పూర్తి గావించబడుటకు ఏదేని నిర్ధేశిత సమయాన్ని నిర్ణయించండి అని అన్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఐదేళ్లు నిర్దేశించారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఈ పందెంను గూర్చి తెలియగా ఇలా పేర్కొన్నారు. బిజ్ఇ సినీన అనే పదాన్ని మూడు నుండి తొమ్మిది సంవత్సరాల కాలపరిమితి కోసం పలుకడం జరుగుతుంది. కాబట్టి, 10 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిని నియమించాలి. మొత్తానికి ఈ వివరణ ప్రకారం ఈ భవిష్యవాణి 9వ సంవత్సరంలో బదర్ యుద్ధం సందర్భంగా నెరవేరింది. రోమన్లు తిరిగి విజయం సాధించారు.

కొంతమంది యువకులు లేదా యుక్తవయస్సులో ఉన్న పిల్లలు - కొందరు నాకు వ్రాసారు, గత వారమే నాకు కొన్ని ఉత్తరాలు వచ్చాయి - ఇస్లాం నిజమైన మతమని మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దైవ ప్రవక్త అని మాకు ఎలా తెలుస్తుంది? అదే విధముగా ఇతరులు నిజమైన ప్రవక్తలు కారా? అని కూడ అడుగుతున్నారు. ఇక్కడి సమాజం మరియు పర్యావరణం వారిపై ప్రభావం చూపుతోంది. అందుకే ఇస్లాం ధర్మం గురించి వారికి సందేహాలు కలిగిస్తుంది. వారు ఈ చరిత్రను మరియు ముస్లిమేతరుల సాక్ష్యాన్ని అంగీకరించాలి. మరియు వారు ఈ యుగంను గురించి పవిత్ర ఖురాన్ చేసిన భవిశ్యవాణులను వారు ఆలోచించాలి. తల్లిదండ్రులు స్వయముగా పవిత్ర ఖురాన్‌ను చదివి, ఇస్లాం ధర్మం యొక్క సత్యాన్ని ఎలా రుజువు చేయాలో వారి పిల్లలకు చూపించాలి. ఇస్లాం సత్యనిదర్శనానికి వేలాది సంఖ్యలో నిదర్శనాలు ఉన్నాయి.కావున తల్లిదండ్రులతోపాటు యువత కూడా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.

కేవలం ప్రశ్నిస్తే సరిపోదు. ఎవరైనా ప్రశ్నలు అడగాలనుకుంటే, వారు తమ స్వంత జ్ఞానాన్ని పెంచుకోవడానికోసం ప్రశ్నించడానికి ప్రయత్నించాలి. అదేవిధంగా, మన ఉపశాఖలు కూడా ఈ విషయంలో వారికి అవగాహన కల్పించడానికి ప్రయత్నించాలి. ఈ ప్రశ్న నన్ను చాలాసార్లు అడిగారు. ఏది ఏమైనప్పటికీ, దీనిని వివరించడం చాలా ముఖ్యం అందుకే నేను దానిని ఇక్కడ ప్రస్తావించాను. నేను ఇప్పుడు చర్చలో ఉన్న అంశానికి తిరిగి వస్తాను.

బదర్ యుద్ధం మదీనాకు వలస వచ్చిన మొదటి సంవత్సరంలో మరియు ప్రవక్తృత్వ ప్రకటన చేసిన పద్నాలుగో సంవత్సరంలో జరిగింది. దీనికి తొమ్మిదేళ్ల ముందు ప్రవక్తృత్వ ప్రకటన జరిగిన ఐదవ సంవత్సరం. ఈ ప్రకారంగా చూసినచో ఇది భవిష్యవాణి అవతరించిన సమయం ప్రవక్తృత్వపు 5వ సంవత్సరం కాగా, ఆ భవిష్యవాణి పూర్తి గావించబడినది ప్రవక్తృత్వపు 14వ సంవత్సరంలో లేదా వలస తర్వాత మొదటి సంవత్సరంలో నెరవేరింది. హుదైబియా ఒప్పందం జరిగిన సంవత్సరంలో, అంటే వలస తర్వాత ఆరవ సంవత్సరంలో ఈ భవిష్యవాణి పూర్తి గావించబడిందని కొందరు పేర్కొన్నారు. అయితే, ఇది సరికాదు. సాహి-బుఖారీ మొదలైన వాటిలో, బైజాంటైన్ (రోమన్) చక్రవర్తికి ఇస్లాం సందేశాన్ని అందించడానికి ప్రవక్త యొక్క రాయబారులు వెళ్ళినప్పుడు ఆ రాజు ఆ విజయానికి కృతజ్ఞతలు. తెల్పుటకు సిరియాకు వచ్చినట్లు గలదు. రాయబారులు హుదైబియా ఒప్పందం తర్వాత లేఖలు తీసుకొని వెళ్ళినట్లు తెలుస్తోంది. ప్రజలు దీనిని బైజాంటైన్ విజయ సమయం అని తప్పుపట్టడానికి ఇదే కారణమని భావించవచ్చు. అయితే, ఇది అలా కాదు. ఇది విజయ సమయం కాదని స్పష్టంగా తెలుస్తుంది. ఇది ఆ విజయ వేడుకల సమయం కాదు. కేవలం విజయ వేడుకుల సందర్భం మాత్రమే.


ఆ విజయాన్ని జరుపుకోవడానికి చక్రవర్తి అక్కడికి వెళ్ళాడు. అయినప్పటికీ, మేము వివరాలను పోల్చినప్పుడు, 609 వ సంవత్సరంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ ప్రకటన చేశారు. 610 వ సంవత్సరం నుండి రోమన్‌లు మరియు పర్షియన్ల మధ్య ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. 613వ సంవత్సరంలో యుద్ధం ప్రకటించబడింది. 614 వ సంవత్సరంలో బైజాంటైన్‌లు (రోమన్‌లు) అధికారాన్ని (భూమిని) కోల్పోవడం ప్రారంభించారు. 616 వ సంవత్సరంలో, బైజాంటైన్లు ఓటమిని చవిచూశారు. 622 వ సంవత్సరంలో బైజాంటైన్‌లు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించారు. 623 వ సంవత్సరంలో , బైజాంటైన్ విజయం ప్రారంభమైంది. 625 వ సంవత్సరంలో బైజాంటైన్‌లు పూర్తి విజయం సాధించారు. ఈ కాలక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ భవిష్యవాణి యొక్క ప్రత్యేకత ఏమిటంటే, బైజాంటైన్ ఓటమి ప్రారంభం నుండి బైజాంటైన్ విజయం ప్రారంభం వరకు, ఇది మొత్తం తొమ్మిది సంవత్సరాల సమయం. మరియు బైజాంటైన్లు ఓడిపోయిన సమయం నుండి లెక్కించినట్లయితే. బైజాంటైన్ విజయం వరకు లెక్కించినా కూడ తొమ్మిది సంవత్సరాలకు సమానం అవుతుంది.

ఈ విజయం సాధించిన తర్వాత, హెరాక్లియస్ తన పూర్వపు అలసత్వానికి మరియు ఆనందాలను వెతకడానికి ప్రాధాన్యతను ఇచ్చాడు. ఈ భవిష్యవాణిని నెరవేర్చడం కోసమే, కేవలం కొన్ని సంవత్సరాల వ్యవధి కోసమే , దైవిక శక్తి అతని హృదయాన్ని మరియు మనస్సును ప్రభావితం చేసి అతనికి కొత్త శక్తిని ఇచ్చి ఉండవచ్చును. మొత్తానికి ఈ భవిష్యవాణి నెరవేరిన తర్వాత, అతని జీవితం ఆనందాలను మరియు సోమరితనాన్ని కోరుకునే జీవితంగా మారిపోయి పడుకకే పరిమితమైపోయాడు. (అల్లామా షిబ్లీ నుమానీ, సిరతు నబియ్యి, సంపుటి. 2, పేజీలు. 313-316, ఇదారా ఇస్లామియాత్, సెప్టెంబర్ 2002) (ఎన్సైలోపీడియా బ్రిటానికా, సంపుటి. 2, పే. 341) (ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా, సంపుటి. 4, పేజి 938.)

ఈ చారిత్రాత్మక ఘట్టాలన్నింటిని అల్లామా షిబ్లీ నుమాని తన రచనలలో పొందుపర్చినారు.

రోమన్ సామ్రాజ్యం యొక్క విజయానికి సంబంధించిన తేదీలపై భిన్నాభిప్రాయాలకు సంబంధించి, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా పరిష్కరించారు. "వివిధ కథనాలలో బైజాంటైన్లు హుదైబియా ఒప్పందం యుగంలో ఈ విజయాన్ని పొందారని చెప్పబడింది. ఏది ఏమైనప్పటికీ, ఈ కథనాలు విరుద్ధమైనవి కావు ఎందుకంటే, వాస్తవానికి, బైజాంటైన్ విజయ యుగం బదర్ యుద్ధం నుండి హుదైబియా ఒప్పందం వరకు విస్తరించి ఉంది. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 377)

దీనికి సంబంధించి, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఉండగానే, పర్షియన్లు రోమన్లను యుద్ధంలో ఓడించారని వార్త వచ్చింది. ఇది మక్కా వాసులలో గొప్ప ఆనందాన్ని కలిగించింది, ఎందుకంటే పర్షియన్లు కూడా వారిలాగే విగ్రహారాధకులు. మక్కా వాసులు పర్షియన్లు ఈరానీయులను ఓడించడాన్ని ఒక మంచి శకునంగా భావించసాగారు. దీని అర్థమేమనగా, మక్కా వారు కూడ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై విజయాన్ని సాధిస్తామని భావించసాగారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా ఈ భవిష్యవాణిని అందించాడు. **ఘులిబతి ర్రూము ఫీ అద్‌నల్ అర్‌జి వ హుం మ్మిమ్ బఅది ఘలబిహిం సయఘ్‌లిబూన ఫీ బిజ్ఇ సినీన** (అర్రోమ్: 2-5) రోమన్ సామ్రాజ్యానికి సిరియా వైపు ఉన్న ప్రాంతాలలో నిశ్చయముగా ఓటమి దక్కింది. అంత మాత్రమున ఈ ఓటమిని మీరు శాశ్విత ఓటమిగా భావించకండి. ఓటమి తరువాత ఈ రోమన్‌లు మరల 9 సంవత్సరాల కాలంలో తప్పకుండా విజయాన్ని పొందుతారు. ఈ భవిష్యవాణిని ప్రకటించగానే మక్కా వాసులు చాలా హేళనలు చేశారు. ఈ క్రమంలో మక్కా ప్రజలు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హుతో 100 ఒంటెల పందెంను కాసారు. ఒకవేళ ఆ భవిష్యవాణి పూర్తి గానిచో నీవు మాకు 100 ఒంటెలను ఇవ్వవలసి ఉంటుంది. పరిస్థితులను పరిశీలించి చూసినచో ఈ భవిష్యవాణి నెరవేరడానికి సమయం ఇంకా ఎక్కువ కోరుకొంటుంది. సిరియాలో ఓటమిని చవి చూసిన తరువాత రోమన్ సైన్యం క్రమంగా ఓటమికి గురై వెనుకడుగు



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

వేస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఈరానీ సైనికులు మార్మర సముద్రపు అంచు వరకు చేరుకున్నారు. కాన్స్టాంటినోపుల్ దాని తూర్పు ఆధిపత్యంను పూర్తిగా కోల్పోయింది. అలా రోమన్ సామ్రాజ్యం ఒక చిన్న రాష్ట్ర పరిమాణానికి తగ్గించబడింది. అయితే, దేవుని వాక్యం నెరవేరడానికి కట్టుబడి ఉంది కావున నెరవేరింది.

వారి నిరుత్సాహ స్థితిలోనే, స్వయముగా రోమన్ చక్రవర్తి కాన్స్టాంటినోపుల్ నుండి తన దళాలతో పాటు చివరి యుద్ధం కోసం బయలుదేరాడు మరియు నిర్ణయాత్మక యుద్ధం కోసం ఆసియా తీరంలో ఈరానీయులను కలుసుకున్నాడు. రోమన్లు సంఖ్య పరంగా, ఆయుధపరంగా తక్కువగా ఉన్నప్పటికి ఖుర్ఆన్ కరీం భవిష్యవాణి ప్రకారం ఈరానీయులపై పూర్తి విజయం సాధించారు. పర్షియన్లు పారిపోయారు. ఈరానీయులకు ఈరానీ సరిహద్దులు కాకుండా మరెక్కడ కూడ విశ్రాంతి తీసుకునే అవకాశం లేకుండా పారిపోయారు. మరల రోమన్లు వారి ఆసియా మరియు ఆఫ్రికన్ సామ్రాజ్యాన్ని తిరిగి ఆక్రమించుకున్నారు. (దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలమ్, సంపుటి. 20, పేజి. 445)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు.

"హజ్రత్ అబూ బకర్ సిద్ధిఖ్ రజి అబూ జహల్‌తో పందెం కాసారు. ఈ పందెం కోసం ఖుర్ఆన్ కరీంకు చెందిన ఈ భవిష్యవాణిని నిదర్శనముగా ప్రకటించారు. **అనగా అలీఫ్ లామ్ మీమ్ ఘులిబతి ర్రూము ఫి అద్‌నల్ అర్‌జి వ హుం మ్మిమ్ బఅది ఘులబిహిం సయఘ్‌లిబూన ఫి బిజ్ఇ సినీన** (అర్రోమ్: 2-5) మూడేళ్ల వ్యవధిని నిర్దేశించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణిని గురించి ఆలోచించి, తమ దూరదృష్టి కారణంగా, బిజ్ఇ సినీన పదాలకు విస్తృతమైన అర్థం ఉందని మరియు నానార్థాలు కూడ ఉన్నాయని పేర్కొంటూ పందెం నిబంధనలను తొమ్మిది సంవత్సరాల వరకు సవరణ చేయమని అబూ బకర్ సిద్ధిఖ్‌ను కోరారు. " (ఇజాలా-ఎ-ఔహమ్, రుహాని ఖాజాయిన్, సంపుటి. 3, పేజీలు. పుట 310-311)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో పర్షియన్లు బహుదేవతారాధన చేసేవారు మరియు రోమన్ సామ్రాజ్య చక్రవర్తి క్రైస్తవుడు మరియు ఒకే దేవుణ్ణి విశ్వసించారు." ఈ కారణం చేతనే ముస్లింలు వారి విజయాన్ని ఆకాంక్షించి ఉండవచ్చును. మరల ఇలా తెలిపారు. "రోమన్ సామ్రాజ్యం యొక్క చక్రవర్తి క్రైస్తవుడు మరియు ఒక దేవుడిని విశ్వసించేవాడు. కాని యేసును దేవుని కుమారుడని విశ్వసించేవాడు కాదు. అందుకే, పవిత్ర ఖురాన్ వెలుగులో జీసస్ స్థితిని ఆయనకు అందించినప్పుడు, అతను ఇలా అన్నాడు, 'నా దృష్టిలో, ఖురాన్‌లో పేర్కొనబడిన దానికంటే, జీసస్ స్థాయి ఒక్క అణువు కంటే ఏ మాత్రం గొప్పది కాదు. అతని ఇట్టి సాక్ష్యమును బుఖారీ యొక్క హదీసులో కూడా నమోదు చేయబడింది, అందులో అతను ఇలా పేర్కొన్నాడు, 'ఈ పదాలు తౌరాత్‌ను పోలిన విధంగానే ఉన్నాయని నేను సాక్ష్యమిస్తున్నాను. అతని (యేసు) స్థాయి ప్రవక్త కంటే గొప్పది కాదు.' దీని తర్వాత పవిత్ర ఖురాన్ యొక్క ఈ వాక్యం అవతరించింది: **అలీఫ్ లామ్ మీమ్ ఘులిబతి ర్రూము ఫి అద్‌నల్ అర్‌జి వ హుం మ్మిమ్ బఅది ఘులబిహిం సయఘ్‌లిబూన ఫి బిజ్ఇ సినీన** (అర్రోమ్: 2-5) 'అంటే, 'రోమన్లు ఓడిపోయారు అయితే, తక్కువ సమయంలో, (తొమ్మిదేళ్లలో) వారు మరోసారి విజయం సాధిస్తారు.' ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు రాజ్యాల శక్తులను, బలాన్ని అంచనా వేసినారు, కావున తమ దూరదృష్టిని ఆధారం చేసుకొని ఈ భవిష్యవాణి చేశారని క్రైస్తవులు నిస్సిగ్గుగా మాట్లాడుతారు. ప్రతిస్పందనగా, జీసస్ కూడా అనారోగ్యంతో ఉన్నవారిలో బాగుపడగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నవారిని అంచనా వేస్తారని మరియు వారినే అనారోగ్యం నుండి కాపాడారని మేము చెప్పగలము. (హుజూర్ (అ) నిజానికి వారి ఆరోపణలకు ఉదాహరణనిస్తూ ప్రతిస్పందిస్తున్నారు). అలాంటప్పుడు, జీసస్ యొక్క ఒక్క అద్భుతాన్ని కూడా నిరూపించలేక పోవుదురు. **యౌమిజిన్ య్యఫ్‌రహుల్ మూమినూన** "ఆ రోజున, విశ్వాసులకు రెండు ఆనందములు లభించును. వాటిలో ఒకటి బదర్ యుద్ధంలో విజయం. రెండవది రోమన్‌ల విజయానికి సంబంధించిన భవిష్యవాణి నెరవేరడం. (మాల్ఫుజాత్ , సంపుటి 3, పేజీలు. 298-299, ఎడిషన్ 2022)


యుద్ధం యొక్క పరిస్థితిని ముందే అంచనా వేసినట్లు వారు ఆరోపించారు. అయితే, బదర్ యుద్ధం చుట్టూ ఉన్న పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి, ఇంకా ఈ విజయం యొక్క శుభవార్త కూడా దీనితో పాటు ప్రస్తావించబడింది . అలా రెండు శుభవార్తలు కలిసి నెరవేరాయి.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. "పవిత్ర ఖురాన్ అసంఖ్యాకమైన భవిష్యవాణులతో నిండి యున్నది. మనం చూసినచో రోమన్ సామ్రాజ్యం మరియు పర్షియన్ శక్తులకు సంబంధించిన అసాధారణమైన భవిష్యవాణి కూడ ఖుర్ఆన్‌లో ఉంది. బహుదైవారాధకులు అనగా, పెర్షియన్ సామ్రాజ్యం రోమన్ సామ్రాజ్యాన్ని ఓడించి, ఫలితంగా, వారి భూమిలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్న సమయంలో ఈ భవిష్యవాణి చేయబడింది. మక్కా బహుదైవారాధకులు పర్షియన్ల ఈ విజయాన్ని తమకు శుభసూచకంగా భావించారు. వారిలాగే, పర్షియన్లు కూడా బహుదేవతారాధన చేస్తారని, అందువల్ల, వారు కూడా ధర్మశాస్త్రమును కల్గినటు వంటి తమ ప్రవక్తను ఓడిస్తారని భావించుకున్నారు. అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ఈ భవిష్యవాణిని వెల్లడించాడు . రోమన్ సామ్రాజ్యం చివరికి విజయం సాధిస్తుందని ప్రకటించాడు. ఈ భవిష్యవాణి రోమన్ సామ్రాజ్యం యొక్క విజయానికి సంబంధించినది కాబట్టి, ఈ అధ్యాయానికి సూరా అర్రోమ్ అని పేరు పెట్టారు అనగా రోమ్ అధ్యాయం. అరేబియా దేశంలోని బహుదేవతారాధనులు పర్షియన్ సామ్రాజ్యం యొక్క విజయాన్ని వారి స్వంత విజయానికి చిహ్నంగా తీసుకున్నారు కాబట్టి, రోమన్ సామ్రాజ్యం మరోసారి విజయం సాధించినప్పుడు, ముస్లింలు బహుదేవతారాధనపై కూడా విజయం సాధిస్తారని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ భవిష్యవాణిలో పేర్కొన్నాడు. కాబట్టి, ఇది ఖచ్చితంగా అలాగే జరిగింది.

దీనికి సంబంధించి పవిత్ర ఖురాన్ యొక్క సూక్తులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **అలీఫ్ లామ్ మీమ్ ఘులిబతి ర్రూము ఫి అద్‌నల్ అర్‌జి వ హుం మ్మిమ్ బఅది ఘులబిహిం సయఘ్‌లిబూన ఫి బిజ్ఇ సినీన** (అర్రోమ్: 2-5) "'నేను అల్లాహ్‌ను సర్వజ్ఞుడిని. రోమన్లు సమీపంలోని భూమిలో ఓడిపోయారు, మరియు వారు, వారి ఓటమి తర్వాత, మూడు నుండి తొమ్మిది సంవత్సరాల వ్యవధిలో విజయం సాధిస్తారు. మరియు ఆ రోజున విశ్వాసులు సంతోషిస్తారు.' కావున సరిగ్గా అలాగే జరిగింది మూడు నుండి తొమ్మిది సంవత్సరాల నిర్ణీత వ్యవధిలోనే రోమన్ సామ్రాజ్యం మరోసారి పర్షియన్లపై విజయం సాధించింది. అదే రోజున, ఇస్లాం అనుచరులకు విజయం లభించిన బదర్ యుద్ధం జరిగిన రోజు కావడంతో ముస్లింలు బహుదేవతారాధనపై కూడా విజయం సాధించారు. (చష్మా-ఎ-మరిఫత్, రుహానీ ఖజాయిన్ సంపుటి. 23, పేజీ. 320)

మరల ఇలా తెలిపారు: "ఈ భవిష్యవాణి ఎంత అద్భుతంగా మరియు గొప్పగా ఉందో ఆలోచించండి. ఈ భవిష్యవాణి ముస్లింలు చాలా బలహీనమైన మరియు నిస్సహాయ స్థితిలో ఉన్న సమయంలో, వారి వద్ద ఎలాంటి సంపద లేదా అధికారం లేని సమయంలో, వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శత్రువులు కూడ వీరు చాలా త్వరగా నాశనం చేయబడతారని భావిస్తున్న సమయంలో అవతరించింది. అంతేకాకుండా, భవిష్యవాణిలో ఒక కాల వ్యవధి కూడా నిర్దేశించబడింది: ఆ తరువాత యౌమ ఇజిన్ యఫ్‌రహుల్ మూమినూన్. అని పలికి ఈ భవిష్యవాణి రెండు అంశాలను పేర్కొన్నది. అంటే రోమన్ సామ్రాజ్యం పర్షియన్లపై విజయం సాధించిన రోజు, ముస్లింలు కూడా విజయం సాధించి సంతోషిస్తారు. భవిష్యవాణిలో పేర్కొన్నట్లుగా, అది బద్ర్ రోజున నెరవేరింది. మరియు రోమన్ సామ్రాజ్యం విజయం సాధించినట్లే, ముస్లింలు కూడా విజయం సాధించారు. (మాల్ఫుజాత్, సంపుటి 2, పేజి. 387, ఎడిషన్ 2022)

మొత్తానికి ఈ సంఘటనల పరంపర కొనసాగుతుంది. ఈ ఘటనలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ముడిపడి ఉన్నాయి. మిగిలిన వాటిని తరువాత ప్రస్తావించుతాను. జుమా నమాజ్ తర్వాత, యు.కే కు చెందిన ఫిరాస్ అలీ అబ్దుల్ వాహిద్ సాహిబ్ గారి పరోక్ష జనాజ నమాజ్‌ను నేను చదివిస్తాను.వారు ఇటీవలే 47 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అతను ఇరాక్‌కు చెందినవాడు మరియు 2012లో బైఅత్ చేసి జమాఅత్‌లో ప్రవేశించాడు. అతనికి భార్య, కూతురు ఉన్నారు. అతను చిన్నతనంలోనే పవిత్ర ఖురాన్‌ను జ్ఞాపకార్థం చేశాడు. అతను పెరిగేకొద్దీ, తన విశ్వాసంతో తీవ్రవాద భావజాలాలను అభివృద్ధి చేశాడు, తద్వారా తీవ్రవాద ముస్లింలలో చేరాడు. అతను టి.వి చూడటంను హరామ్‌గా భావించి తన ఇంట్లో ఉన్న టెలివిజన్‌ని కూడా అమ్మేశాడు. ఇంట్లో ఉన్న ఫోటోలను కూడా హరామ్ అని చెప్పి చింపేశాడు. అతను స్వయంగా మంచి కళాకారుడు, అయినప్పటికీ, కొంతమంది మతాధికారుల నుండి మతపరమైన జ్ఞానాన్ని పొందిన తరువాత, అతను పూర్తిగా మతోన్మాదంగా మారాడు అన్ని రకాల చిత్ర కళలకు దూరంగా ఉన్నాడు. కానీ తాను సరైనవాడా? కాదా? మరియు ఇస్లాం కూడా నిజమైనదా? కాదా? అనే సందేహాన్ని అతను పెంచుకున్నాడు. అతను తన క్రిస్టియన్ క్లాస్‌మెంట్‌తో స్నేహం చేసాడు . కొంతకాలం తర్వాత అతనిచే ప్రభావితమయ్యాడు. ఇస్లాం గురించి తనకు ఉన్న సందేహాలను తొలగించలేకపోయినందున, అతని ప్రశ్నలకు సమాధానాలు లభించినందున అతడు క్రైస్తవుడు అయ్యాడు. అయితే, కాలక్రమేణా, అతనిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై ప్రేమాభిమానాలు ఉత్పన్నం కావడంతో మరల అతడు ఇస్లాంను స్వీకరించాడు. అతను చాలా కష్టజీవి. బాగా చదివేవాడు. అతను యూనివర్శిటీ ఆఫ్ బాస్రా నుండి కాలేజ్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఎకనామిక్స్‌లో డిగ్రీని పొందాడు. అతడు భాషలను నేర్చుకోవాలనే అభిరుచిని కలిగి ఉన్నాడు, దాని ఫలితంగా అతను ఆంగ్లంలో నిష్ణాతులు అయ్యాడు మరియు కొంతవరకు ఫ్రెంచ్, స్పానిష్, జర్మన్ మరియు






EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 18 JAN - 2024 Issue No - 03

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

రష్యన్ కూడా నేర్చుకున్నాడు. 2009 లో, అతను ఇక్కడ తన భార్యతో యు.కేకు వచ్చాడు. ఇక్కడే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనికి ఒక కుమార్తెను అనుగ్రహించాడు. యు.కే చేరుకున్న తర్వాత, ఫిరాస్ సాహిబ్ దైవికముగా ఎంటిఏఓ అల్-అరబియాను చూడడంను ప్రారంభించాడు. అక్కడ నుండి అతను తన ప్రశ్నలకు సమాధానాలు పొందడం ప్రారంభించాడు. చివరికి అతని హృదయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్య నిదర్శనం ఎంతగా పెరిగిపోయిందనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశంసిస్తూ వ్రాసిన అరబిక్ పద్యాలను తరచుగా పాడేవారు. ఈ సమయంలో అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మను ఒక పెద్ద మసీదులో ఉపన్యాసం చేస్తున్నట్లుగా కలలో చూశాడు. ఆ సమయంలో వారి శుభప్రదమైన ముఖం నుండి కాంతి వెలువడింది. ఆ తరువాత ఒక నవయువకుడిని ఒక వార్తా విలేఖరి వలె మైక్రోఫోన్‌లో మాట్లాడుతు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభప్రదమైన పేర్లతో ప్రజలను హుజూర్ (అ)ను అనుసరించండి అని పిలుస్తున్నట్లుగా కలలో చూశాడు. చివరికి 2012లో, అతను బైఅత్ చేశాడు. అతను షెఫీల్డ్‌కు చెందిన డాక్టర్ బిలాల్ తాహిర్‌తో పరిచయం పెంచుకున్నాడు. వారి ద్వారనే వారు తమ బైఅత్ అభ్యర్ధనను పంపారు. ఆ తరువాత వారితో కలిసి మెలసి ఉంటూ జమాఅత్‌కు చెందిన అనేక పుస్తకాలను అధ్యయనం చేశాడు. ప్రశ్న-జవాబుల కార్యక్రమాల నుండి ప్రయోజనం పొందాడు. అతి త్వరలోనే , అతను జమాఅత్ యొక్క అభిప్రాయాలు మరియు నమ్మకాలను ప్రచారం చేయడం ప్రారంభించాడు, ఆరోపణలకు వ్యతిరేకంగా సమాధానాలను ఇవ్వడం, జమాఅత్‌కు అనుకూలంగా మేధోపరమైన ఖండనలను ప్రదర్శించడం కూడ ప్రారంభించాఉ.

జోర్డాన్ నుండి యజాన్ రబాబా ఇలా వ్రాశాడు, "సోదరుడు ఫిరాస్ అబ్దుల్ వాహిద్ చాలా మంచి అహ్మదీయుడు. అతను జమాఅత్ పుస్తకాలను అధ్యయనం చేసేవాడు. అతను జమాఅత్ యొక్క ప్రత్యర్థులకు మరియు మతభ్రష్టులకు సమాధానాలు ఇచ్చేవాడు. అతను ఇస్లాం అహ్మదీయత్ యొక్క నిజమైన రక్షకుడు. ఫేస్‌బుక్‌లోని వ్యక్తులు అతన్ని 'ఫారిస్-ఎ-అహ్మదీయత్' అని పిలిచారు, అంటే అహ్మదీయత్ గుర్రపు స్వారీ యోధుడు. అతడిని గుర్తు చేసుకుంటున్నప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనిని మన్నించుగాకా!.

తమీమ్ అబు దక్కా ఇలా వ్రాశాడు, "ఫిరాస్ సాహిబ్ ఒక అసాధారణ పరిశోధకుడు మరియు అరబిక్ మరియు ఆంగ్ల అనువాదాలు మరియు రచనలలో అనూహ్యంగా నైపుణ్యం కలిగి ఉన్నాడు. జమాఅత్ వెబ్‌సైట్‌లోని ప్రశ్నలకు ప్రతిస్పందించే బృందంలో అతను క్రియాశీల సభ్యుడు. అతని సమాధానాలు ఎల్లప్పుడూ సంపూర్ణముగా మరియు సాక్ష్యాలతో ఉంటాయి. అతను తన సమాధానములకు జమాఅత్‌కు చెందిన మరియు జమాత్‌యేతర అరబిక్ మరియు ఇంగ్లీష్ మూలాల నుండి రెఫరెన్స్‌లను ఇచ్చేవారు. కొంతమంది అరబ్ మతభ్రష్టులు మరియు తిరుగుబాటుదారులు గందరగోళాన్ని లేవనెత్తినప్పుడు, ఫిరాస్ సాహిబ్ వారి ఆరోపణలకు సమాధానాలు ఇవ్వడానికి మరియు అండగా నిలిచేందుకు ముందు వరుసలో నిలిచున్నాడు. తన సంపూర్ణ విశ్వాసం, అభిమానం కారణంగా, అతను జమాఅత్‌ను మరియు ఖిలాఫత్‌ను రక్షించుటకు ప్రయత్నించేవాడు.

డాక్టర్ ఐమన్ ఒదేహ్ ఇలా వ్రాసారు, "తన వ్యాసాలు మరియు రచనల ద్వారా, మరణించిన మా సోదరుడు ఫిరాస్ అబ్దుల్ వాహిద్ తన అపారమైన జ్ఞానం మరియు అసాధారణ తెలివితేటలకు ప్రసిద్ధి చెందాడు. అతను చాలా కాలం పాటు ఈ జమాఅత్ సభ్యుడు కాదు, అయినప్పటికీ ఈ తక్కువ సమయంలో కూడా, అతను జమాఅత్ యొక్క అభిప్రాయాలు మరియు విశ్వాసాల గురించి లోతైన జ్ఞానాన్ని పొందాడు మరియు ప్రతిస్పందించే సమాధానాలతో, అతను ప్రత్యర్థులను నిశబ్ధంగా ఉండేటట్లు చేసేవాడు. మృతునికి కొన్ని సంవత్సరాల క్రితం మన అరబి వెబ్‌సైట్‌లోని ప్రశ్నలకు సమాధానమిచ్చే బాధ్యతను అప్పగించారు, అతను దానిని చివరి వరకు శ్రద్ధగా నిర్వహించాడు మరియు గొప్ప అభిమానంతో మరియు చిత్తశుద్ధితో పనిచేశాడు. ప్రశ్నలు మరియు సమాధానాల కోసం అరబిక్ వెబ్‌సైట్, బసాత్ అహ్మదీ లో అతను సుమారు 800 వ్యాసాలు మరియు ఆరోపణలు మరియు ప్రశ్నలకు సమాధానాలను వ్రాసారు. ఇవి అతని నిగూఢ పాండిత్యమునకు మరియు సంఘం యొక్క అభిప్రాయాలు మరియు విశ్వాసాలను వ్యాప్తి చేయడంలో ఆరోపణలకు ప్రతిస్పందించడం వంటివి అతని అభిరుచికి సాక్ష్యమిస్తూనే ఉన్నాయి. ." సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతునికి క్షమాపణ మరియు దయను ప్రసాదించి అతని స్థితిని ఉన్నతీకరించుగాకా!. అతను తన భార్య మరియు కుమార్తెను రక్షించి, వారికి సహనం మరియు సహనాన్ని ప్రసాదించుగాకా!. అతని ధర్మబద్ధమైన కోరికలను తన కుటుంబం కోసం అంగీకరించుగాకా!. దుఆలను స్వీకరించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని స్థానంలో అతనిలాంటి సమాజ ప్రజలను ప్రసాదించుగాకా!. నేను చెప్పినట్లుగా, జుమా నమాజ్ తర్వాత, ఇన్షా అల్లాహ్ నేను జనాజ నమాజ్‌ను చదివిస్తాను.

(6వ పేజి తరువాత )

ఈ మృతుడు వారి కుటుంబానికి చెందిన వాడు. 15 సంవత్సరాల వయస్సులో వీరు నైరోబీ నుండి యు.కేకు వచ్చారు. వీరు హజ్రత్ ఖలీఫా సలాహుద్దీన్ సాహిబ్ కుమార్తె మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ డాక్టర్ ఖలీఫా రషీదుద్దీన్ గారి మనవరాలు అయిన అమతుల్ బషీర్ సాహిబాను వివాహం చేసుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో అర్షద్ అహ్మదీ సాహిబ్ వసియ్యత్ చేశారు. వారు తమ జ్ఞాపకార్థం తన భార్యతో పాటు, ఇద్దరు కుమారులను మరియు ఒక కుమార్తెను విడిచిపెట్టారు. జమాత్‌తో వీరికి పటిష్టమైన అనుబంధం ఉంది. అతను ఎక్కడ నివసించినా, అతను ఏదో ఒక విధంగా జమాత్‌కు సేవ చేసేవాడు. ఖుద్దమ్-ఉల్-అహ్మదీయాలో అతను ముహతమీమ్‌గా పనిచేశాడు. అతను 20 సంవత్సరాలకు పైగా యు.కే జాతీయ కార్యదర్శి ఇషాత్‌గా పనిచేశాడు. అతను విద్యావంతుడు. సల్మాన్ రష్దీ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తూ పుస్తకాన్ని వ్రాసినప్పుడు అర్షద్ సాహిబ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారి సూచనలు మరియు సలహాల మేరకు దానిని ఖండించే విధముగా ఒక పుస్తకాన్ని వ్రాసే అవకాశం లభించింది. సామూహిక నమాజ్‌లను క్రమం తప్పకుండా సలిపేవారు. మేము ఇక్కడికి మారినందున, వారు కూడ ఖలీఫా సమక్షంలో నమాజ్ సల్పవలెననే ఉద్దేశంతో ఇస్లామాబాద్ సమీపంలో ఒక ఇంటిని కొనుగోలు చేశాడు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల వారికి అమితమైన అభిమానం ఉండేది. అతను క్రమం తప్పకుండా పవిత్ర ఖురాన్ పఠించేవాడు. మరణించిన వ్యక్తికి ఇస్లాం అహ్మదీయత్ సందేశాన్ని ప్రచారం చేయాలనే అభిరుచి ఉంది. క్రమం తప్పకుండా చందాను చెల్లించేవారు. అందరినీ ప్రేమగా, ఆప్యాయంగా కలుసుకునేవాడు, అనర్గళంగా మాట్లాడేవాడు. ఖిలాఫత్ పట్ల గౌరవప్రదమైన అనుబంధాన్ని కలిగి ఉన్న నిజాయితీ పరుడువారు. ఒక సందర్భంలో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబూహ్ రహ్మ గారు అతని గురించి ఇలా అన్నారు: "అర్షద్ అహ్మదీ సాహిబ్ చాలా విధేయుడిగా ఉంటాడని నేను ఎప్పుడూ గుర్తించాను, అలాంటి వారు చాలా అరుదుగా కనిపిస్తారు. నేను అతనికి ఏది చెప్పినా వెంటనే అంగీకరిస్తాడు. అతనిలోని ఈ గుణం కారణంగా, అతని పట్ల మరియు అతని కుటుంబం పట్ల నాకు చాలా గౌరవం కల్గింది. వాస్తవానికి, ఖిలాఫత్ పట్ల ఈ విధేయత మరియు గౌరవం అలాగే కొనసాగింది. నేను కూడ అతడు ఖిలాఫత్ పట్ల వినయంగా మరియు విధేయుడిగా ఉంటాడని చూశాను. అతను ఎల్లప్పుడూ జమాత్ గౌరవం మరియు మర్యాదలకు పాధాన్యతను ఇచ్చేవాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనిపై తన దయ మరియు కరుణలను కురిపించుగాకా!. అతని పుణ్యకార్యాలను కొనసాగించే అవకాశాన్ని అతని పిల్లలకు ప్రసాదించుగాకా!. వారి కుమారులలో ఒకరు జీవిత సమర్పితుడు.

ఒక ఆఫ్రికన్ అమెరికన్ అయిన అహ్మద్ జమాల్ సాహిబ్ గారి పరోక్ష అంత్యక్రియలను కూడ చదివిస్తాను. అతను అమెరికాలో నివసిస్తున్నాడు. ఇటీవల 92 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వారు 1930లో జన్మించాడు మరియు 1951లో హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి చేతిలో బైఅత్ చేశారు. 1950లు మరియు 1960లలో, చికాగోలోని మస్జిద్ సాదిక్ కోసం ఆర్థిక త్యాగం చేసే అవకాశం వారికి లభించింది. వారు చాలా వినయపూర్వకమైన మరియు నిరాడంబరమైన వ్యక్తిత్వం గలవారు. వారు జమాత్ మరియు ఖిలాఫత్‌తో ప్రేమ మరియు విధేయతతో కూడిన బంధాన్ని కలిగి ఉండేవారు. ఎంటిఏ చూడటానికి వారు మొదట డిష్ యాంటెన్నాను ఇన్‌స్టాల్ చేసి, ఆ తర్వాత ఆన్‌లైన్‌లో చూసేవాడు. అతను నా ప్రసంగాలు మరియు ఉపన్యాసాలను క్రమం తప్పకుండా వినేవాడు. అతను తన స్నేహితులు మరియు బంధువులతో ఉపన్యాసాల గురించి చర్చించేవాడు. ఉపన్యాసాలు వినడమే కాకుండా నోట్స్ రాసుకుని చర్చించుకునేవాడు. మృతుడు మసీదుకు 90 మైళ్ల దూరంలో నివసించేవాడు. అతని వయస్సు మరియు ఆరోగ్యం సరిగా లేనప్పటికీ, అతను జుమా ప్రార్థనల కోసం క్రమం తప్పకుండా వచ్చేవాడు. అతను క్రమం తప్పకుండా చందా ఇచ్చేవారు. రెండవసారి గుర్తు చేయవలసిన అవసరం ఉండేది కాదు. అతను ఇతర ఆర్థిక కార్యక్రమాలలో కూడా పాల్గొంటాడు. అతనికి ఒక కుమార్తె ఉంది, కానీ ఆమె జమాత్‌లో భాగం కాదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతునిపై తన క్షమాగుణంను మరియు దయను కురిపించుగాకా!. వారు తన కుమార్తె కోసం చేసిన ప్రార్థనలను అంగీకరించుగాకా!. ఆమెకు కూడ అహ్మదీయత్‌ను అంగీకరించే అవకాశం కలుగుగాకా!. ఒకటి ప్రత్యక్ష జనాజ ఉన్నది. రెండు పరోక్ష జనాజలున్నాయి. జుమా నమాజ్‌ల తరువాత జనాజ నమాజ్‌ను చదివిస్తాను.

(సమాప్తం)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz